# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 345, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -18 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## పశ్చిమ బెంగాల్ టీచర్లకు స్వల్ప ఊరట..

అప్పటి వరకూ ఉద్యోగాల్లో కొనసాగేలా సుప్రీం గ్రీన్ సిగ్నల్



కొత్త టీచర్ల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు బోధన కొనసాగించవచ్చు

ఈ ఉపశమనం 2016 నియామకాలపై దర్యాప్తు సమయంలో ఆరోపణలు లేని అసిస్టెంట్ టీచర్లకే వర్తిస్తుంది.

2లో

మా దగ్గర రెండు రకాల గుర్రాలు ఉన్నాయి...

## మొత్తం మార్చేస్తాం



- గుజరాత్ తో పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు
- బీజేపీ, ఆరెస్సెస్ ను ఓడించే శక్తి కాంగ్రెస్ కు మాత్రమే ఉంది
- మార్పు గుజరాత్ నుంచే ప్రారంభమవుతుంది

వక్ఫ్ చట్టం-2025ను సవాల్ చేస్తూ 72 పిటిషన్లు...

## సుప్రీంకోర్టులో విచారణ

వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 72 పిటిషన్లు




2లో

సమాధానం చెప్పేందుకు వారం రోజుల గడువు కోరిన కేంద్రం

తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులు డీనోటిఫై చేయబోమని తెలిపిన కేంద్రం



2లో

## మే 2న అమరావతికి రానున్న మోదీ

- ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఖరారు.. షెడ్యూల్ వివరాలు!
- ఆరోజు సాయంత్రం 4 గంటలకు రాజధాని పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమం
- సచివాలయం వెనుక బహిరంగసభ వేదిక ఏర్పాటు



2లో

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు...

'అణు క్షిపణి' అంటూ ఉపరాష్ట్రపతి ఘాటు వ్యాఖ్యలు

- ఇటీవల బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీం తీర్పు
- న్యాయవ్యవస్థపై ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధంకర్ విమర్శలు
- రాష్ట్రపతిని కోర్టులు ఆదేశించలేవని, ఆర్టికల్ 142 దుర్వినియోగమవుతోంది

# ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు



- ఇటీవలే ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం
- తాజాగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదంతో గెజిట్‌ను జారీ
- ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు

అమరావతి: రెండు రోజుల కిందట ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో, ఏపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేసింది. మిగతా..2లో




## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు



యంగ్ గ్లోబల్ లీడర్'గా ఎంపికైన రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రికి అభినందనలు తెలిపిన చంద్రబాబు

రామ్మోహన్ కృషి, నాయకత్వ పటిమకు లభించిన గుర్తింపు అని ప్రశంస

అమరావతికి వస్తున్న మోదీ...

## ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తర్వాతే రావాలి

అమరావతికి మోదీ చేసిన సాయం

చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమే

ఇప్పుడు మళ్లీ సున్నం కొట్టడానికి వస్తున్నారు

హామీలన్నీ బుట్ట దాఖలు చేసి ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారు



అమరావతి: ప్రధాని మోదీ మే 2న అమరావతిలో పర్యటించనున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనని ఆమె అన్నారు. ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టారని... ఇప్పుడు మళ్ళీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శించారు. మిగతా..2లో

# తెలంగాణలో నయా కుంభకోణం..



బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెడుతున్న పోలీస్ అధికారులపై సుప్రీంకోర్టుకు వెళ్తామని తెలిపారు. తప్పు చేస్తోన్న పోలీస్ అధికారులు ఊచలు లెక్కపెట్టక తప్పదని కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు.

2లో

రేవంత్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చెరువును తాకట్టు పెట్టిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని ఆరోపణలు చేశారు.

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచన తమకు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఐదేళ్ల అధికారంలో మిగతా..2లో




## కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి: పాక్ ఆర్మీ చీఫ్

ఇస్లామాబాద్‌లో ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్

కశ్మీర్ ను విస్మరించబోమని పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ పునరుద్ఘాటన

విదేశాల్లోని పాకిస్థానీయులు దేశ రాయబారులని వ్యాఖ్య

మరుబెనీ రూ. 1,000 కోట్ల

# పెట్టుబడితో ప్రాజెక్టు



- ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో దశలవారీగా ప్రపంచ స్థాయి నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు
- జపాన్‌కు చెందిన వ్యాపార దిగ్గజం మరుబెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది
- హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు మరుబెనీ సంసిద్ధం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలక పెట్టుబడి ఒప్పందాలను కుదుర్చుకుంది. జపాన్‌కు చెందిన వ్యాపార దిగ్గజం మరుబెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు మరుబెనీ సంసిద్ధమైంది. టోక్యోలో మరుబెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి, ఫ్యూచర్ సిటీలో

జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం టోక్యో నగరంలో ప్రఖ్యాత మల్టీనేషన్ వ్యాపార దిగ్గజం సోనీ కార్పోరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా సోనీ కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలిసింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ప్రదర్శించిన కంపెనీ ప్రతినిధులు, ఆయా ఉత్పత్తులతో పాటు వారి పని తీరును ముఖ్యమంత్రి గారికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి గారి బృందం వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఎక్స్ , గేమింగ్ రంగాలలో పెట్టుబడుల విస్తరణకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్-టు-ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి గారు తమ భవిష్యత్తు విజన్‌ను వారితో పంచుకున్నారు.



2లో



## వక్ఫ్‌బోర్డు ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద ముస్లింలకు పంచుతాం

హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తులను డిజిటలైజేషన్ చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఎప్పటికప్పుడు ప్రకటిస్తామన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు ఆస్తులపై వచ్చిన ఆదాయంలో లాభాన్ని పేద ముస్లింలకు పంచుతామన్నారు. దేశ వ్యాప్తంగా లక్షల ఎకరాల భూమి కబ్జాకు గురైందని, ముస్లిం సమాజం వాస్తవాలు గుర్తించాలని కోరారు. జిల్లాల్లో నిర్వహించే సమావేశాలకు అన్ని వర్గాల వారిని ఆహ్వానించాలని పార్టీ నేతలను కోరారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణలోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ నేతలకు సూచించారు.

తెలంగాణలో రైతుల కోసం

# కొత్త చట్టం..

మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

భూ భారతి చట్టంతో రైతుల అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి



నారాయణపేట జిల్లా: భూ భారతి చట్టంతో రైతుల అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం)నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామంలో భూభారతి పోర్టల్, రెవెన్యూ సదస్సు, గ్రామసభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మిగతా..2లో

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శుక్రవారం - 18 - ఏప్రిల్ - 2025

## పశ్చిమ బెంగాల్ టీచర్లకు స్వల్ప ఊరట..

న్యూఢిల్లీ: విద్యార్థులు ఇబ్బందులు పడకూడదని, నియామకాల్లో అవకతవకల కారణంగా ఈ నెల ప్రారంభంలో నియామకాలు రద్దు చేసిన పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయులు.. తాజా ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు విధుల్లో కొనసాగవచ్చని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పశ్చిమబెంగాల్ ఉపాధ్యాయ నియామక కుంభకోణంపై ఈ నెల ప్రారంభంలో విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు 2016లో చేపట్టిన 25,753 మంది టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది నియామకాలు చెల్లవని తేల్చి చెప్పింది. ఆ నియామకాలను రద్దు చేస్తూ గతంలో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం సమర్థించింది. తాజాగా, టీచర్ల నియామకం రద్దులో స్వల్ప ఊరట కల్పించింది.

ఆ ఉద్యోగులకు వర్తించదు

కొత్త టీచర్ల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు బోధన కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు గురువారం పేర్కొంది. అయితే, ఈ ఉపశమనం 2016 నియామకాలపై దర్యాప్తు సమయంలో ఆరోపణలు లేని అసిస్టెంట్ టీచర్లకే వర్తిస్తుంది. గ్రూప్- సీ, గ్రూప్-డీ, నాన్-టిచింగ్ ఉద్యోగులకు ఇది వర్తించదు. ఎందుకంటే వారిలో ఎక్కువమంది నియామకాల్లో అవినీతి పాల్పడ్డారని సుప్రీం కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది.

కొత్త నియామక ప్రక్రియ ఎప్పుడంటే

చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం, పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌కు స్పష్టమైన గడువు విధించింది. కొత్త నియామక ప్రక్రియకు సంబంధించిన ప్రకటన మే 31లోపు విడుదల చేయాలి. డిసెంబర్ 31లోపు ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలి. ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తే, కోర్టు తగిన చర్యలు తీసుకుంటుందనీ, జరిమానా విధించే అవకాశం ఉంటుందని హెచ్చరించింది. ఈ నెల ప్రారంభంలో పశ్చిమ బెంగాల్‌లో 2016 నుంచి పనిచేస్తున్న 25 వేల మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు 2024లో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. నియామకాల్లో భారీ అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన పశ్చిమబెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌కు అత్యున్నత న్యాయస్థానం తలంటింది.

### వక్ఫ్ చట్టం-2025ను సవాల్ చేస్తూ 72 పిటిషన్లు...

## సుప్రీంకోర్టులో విచారణ

ఢిల్లీ: వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 72 పిటిషన్లు దాఖలయ్యాయి. వక్ఫ్ బిల్లుపై సమాధానం చెప్పేందుకు కేంద్రం వారం రోజుల గడువు కోరడంతో న్యాయస్థానం అంగీకరించింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. అప్పటివరకు వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు మే 5వ తేదీకి వాయిదా వేసింది.

### మా దగ్గర రెండు రకాల గుర్రాలు ఉన్నాయి...

## మొత్తం మార్చేస్తాం

ఢిల్లీ: గుజరాత్ లో పార్టీని బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దిగజారుతున్న నేపథ్యంలో... ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాల సొంత రాష్ట్రం గుజరాత్ లో సత్తా చాటి పునర్వైభవాన్ని సాధించాలనే కృత నిశ్చయంతో ఉంది. గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం గురించి ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ... బీజేపీ, ఆరెస్సెస్ ను కేవలం కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదని చెప్పారు. గుజరాత్ పర్యటనలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మార్పు గుజరాత్ నుంచే ప్రారంభమవుతుందని రాహుల్ అన్నారు. పార్టీ అంతర్గత సమస్యలను పరిష్కరించేందుకు నూతన నాయకత్వాన్ని తీసుకొస్తామని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయపరమైనదే కాదని, సిద్ధాంతపరమైనది కూడా అని తెలిపారు. బీజేపీ, ఆరెస్సెస్ లకు కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఓడిస్తుందనే విషయం ప్రజలకు కూడా తెలుసని చెప్పారు. నేతల మధ్య ఆధిపత్య పోరు పార్టీని దెబ్బతీస్తోందని రాహుల్ అన్నారు. తమ వద్ద రెండు రకాల గుర్రాలు ఉన్నాయని... వీటిలో ఒక రకం రేసు గుర్రాలని, రెండో రకం పెళ్లిళ్లకు తీసుకెళ్లే గుర్రాలని తెలిపారు. పెళ్లిళ్లకు వెళ్లాల్సిన గుర్రాలను కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు రేసులకు పంపుతోందని... రేసు గుర్రాలను కొన్నిసార్లు పెళ్లళ్లకు పంపుతోందని చెప్పారు. ఈ గుర్రాలను విభజించాల్సిన అవసరం ఉందని... పరిస్థితిని మారుస్తామని తెలిపారు. సరైన నేతలకు సరైన బాధ్యతలను అప్పగిస్తామని అన్నారు. కొందరు నేతలు బీజేపీకి దగ్గరగా ఉంటున్నారని... అలాంటి వారిని దూరం పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు.

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు...

### 'అణు క్షిపణి' అంటూ ఉపరాష్ట్రపతి ఘాటు వ్యాఖ్యలు

ఢిల్లీ: భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్ న్యాయవ్యవస్థ పనితీరుపై, సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన కొన్ని తీర్పులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి, గవర్నర్‌లు బిల్లులను ఆమోదించడానికి సుప్రీంకోర్టు గడువు నిర్దేశించడాన్ని, అలాగే ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీ నగదు పట్టుబడిన ఘటనపై దర్యాప్తు జరుగుతున్న తీరును ఆయన బహిరంగంగా ప్రశ్నించారు. రాజ్యసభ ఇంటర్న్‌ల ఆరవ బ్యాచ్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ధంకర్, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, రాష్ట్రపతికి కోర్టులు ఆదేశాలు జారీ చేసే పరిస్థితి ఉండకూడదని అన్నారు. "రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని, సంరక్షిస్తానని, కాపాడతానని ప్రమాణం చేసిన రాష్ట్రపతి అత్యంత ఉన్నత స్థానంలో ఉంటారు. అలాంటిది ఇటీవల ఒక తీర్పు ద్వారా రాష్ట్రపతికి ఆదేశాలు జారీ అయ్యాయి. మనం ఎటువైపు వెళుతున్నాం? దేశంలో ఏం జరుగుతోంది?" అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 (సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు) న్యాయవ్యవస్థ చేతిలో 24 గంటలూ అందుబాటులో ఉండే 'అణు క్షిపణి'గా మారిందని, ఇది ప్రజాస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. న్యాయమూర్తులే చట్టాలు చేసే, కార్యనిర్వాహక విధులు నిర్వర్తించే, సూపర్ పార్లమెంటుగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడుతోందని, వారికి చట్టం వర్తించకపోవడంతో జవాబుదారీతనం లోపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. శాసనసభ రెండోసారి ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి లేదా గవర్నర్ నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని, లేదంటే అవి చట్టాలుగా పరిగణించబడతాయని సుప్రీంకోర్టు తమిళనాడు కేసులో ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో ఉపరాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రపతి విధులు కూడా ఆర్టికల్ 201 ప్రకారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని ఆ తీర్పులో ధర్మాసనం పేర్కొంది. మార్చి 14-15 తేదీల్లో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు పట్టుబడిన ఘటనను కూడా ధంకర్ ప్రస్తావించారు. ఈ ఘటన మార్చి 21న ఒక పత్రిక కథనంతో గానీ వెలుగులోకి రాలేదని, ఈ జాప్యం ఆమోదయోగ్యమేనా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు నుంచి అధికారిక సమాచారం వచ్చిందని, అది తప్పు జరిగిందనే సూచనలు ఇచ్చిందని, విచారణ అవసరాన్ని నొక్కి చెప్పిందని అన్నారు. అయితే, నెల రోజులు గడిచినా ఈ కేసులో పురోగతి లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ దేశంలో ఎవరిపైనైనా, నాతో సహా ఏ రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపైనైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. కానీ న్యాయమూర్తుల విషయంలో మాత్రం నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని పరిస్థితి ఉంది" అని ధన్‌ఖడ్ అన్నారు. రాజ్యాంగం ప్రకారం విచారణ నుంచి మినహాయింపు కేవలం రాష్ట్రపతి, గవర్నర్లకు మాత్రమే ఉందని, న్యాయమూర్తులకు ఈ రక్షణ ఎలా లభించిందని ఆయన ప్రశ్నించారు. "ఈ ఘటన నా ఇంట్లో జరిగి ఉంటే, దర్యాప్తు రాకెట్ వేగంతో జరిగేది. కానీ ఇప్పుడు కనీసం ఎడ్లబండి వేగంతో కూడా సాగడం లేదు" అని ధంకర్ వ్యాఖ్యానించారు.

## కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి: పాక్ ఆర్మీ చీఫ్

పాకిస్థాన్ : పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ మరోసారి కశ్మీర్ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ తమకు జీవనాడి వంటిదని, దాన్ని ఎన్నటికీ విస్మరించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వేదికలపై పలుమార్లు వ్యతిరేకత ఎదురైనప్పటికీ, కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ తన పాత వైఖరినే కొనసాగిస్తున్నట్లు మునీర్ మాటలు సూచిస్తున్నాయి. కశ్మీర్ అంశంపై తమ వైఖరి చాలా స్పష్టంగా ఉందని మునీర్ పునరుద్ఘాటించారు. "కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం" అంటూ కశ్మీర్‌పై తమ విధానంలో మార్పు లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ వ్యాఖ్యల ద్వారా కశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ అంత తేలిగ్గా వదిలిపెట్టదని ఆయన మరోసారి సంకేతాలు పంపారు. ఈ సమావేశంలో విదేశాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను ఉద్దేశించి మునీర్ ప్రసంగించారు. "విదేశాల్లో ఉన్న మీరంతా పాకిస్థాన్ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోవద్దు. హిందువులతో పోలిస్తే మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆశయాలు భిన్నమని మన పూర్వీకులు భావించారు. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం కోసం మన పెద్దలు ఎంతో పోరాడారు. ఈ గాథను తర్వాతి తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం బలంగా ఉంటుంది" అని అన్నారు. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పెట్టుబడులు రాకపోవచ్చని కొందరు భయపడుతున్నారని ప్రస్తావిస్తూ, "ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా?" అని మునీర్ పరోక్షంగా ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు బలోచిస్థాన్ గర్వకారణమని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

## మే 2న అమరావతికి రానున్న మోదీ



అమరావతి: ఏపీ రాజధాని అమరావతిలో ప్రధాని మోదీ పర్యటించబోతున్నారు. అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని హాజరుకానున్నారు. ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారయింది. మే 2వ తేదీ అమరావతికి మోదీ రానున్నారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను మోదీ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం వెనుక బహిరంగసభ వేదికను ఏర్పాటు చేయనున్నారు. ఈ వేదిక నుంచే పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మోదీ నిర్వహించనున్నారు. భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, ప్రకాశం జిల్లాల ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

# మరుబెనీ రూ. 1,000 కోట్ల పెట్టుబడితో ప్రాజెక్టు

మొదటి పేజి తరువాయి





టోక్యోలో మరుబెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి, ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. మరుబెనీ రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో దశలవారీగా ప్రపంచ స్థాయి నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించింది. ఈ ఒప్పందానికి సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై ముఖ్యమంత్రి గారి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, మరుబెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ మరియు ఇతర మల్టీనేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ఈ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తారు. దీని ద్వారా రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించే అంచనా ఉంది. మరుబెనీ ఇండస్ట్రియల్ పార్క్ ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి సారిస్తుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు నైపుణ్య ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఫ్యూచర్ సిటీలో మరుబెనీకి స్వాగతం పలికారు. ఈ పార్క్ ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే తొలి ప్రాజెక్ట్ అవుతుందని పేర్కొన్నారు. దీని ద్వారా తెలంగాణలో సుమారు 30,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు సృష్టించబడి, జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు. తెలంగాణలో వ్యాపారానికి అనుకూలమైన అవకాశాలున్నాయని, మరుబెనీకి అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందని ముఖ్యమంత్రి గారు భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ భారతదేశంలోనే తొలి నెట్ జీరో సిటీగా అభివృద్ధి చెందుతుందని, మరుబెనీ పెట్టుబడులకు ముందుకొచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. భారత్-జపాన్ స్నేహ బంధం దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను స్వస్థలంగా భావిస్తారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధిని విస్తరించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ఎంచుకున్న వ్యూహాలు, వారి దార్శనికతను మరుబెనీ నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దయ్ సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు తాము ఆసక్తిగా ఉన్నామని, అక్కడి అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని సకాకురా గారు పేర్కొన్నారు. మరుబెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, మొబిలిటీ వంటి రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 50,000 మంది ఉద్యోగులను నియమించుకుంది.

## తెలంగాణలో నయా కుంభకోణం..

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్ ఐదేళ్లు అధికారంలో ఉండాలని తాము కోరుకుంటున్నామని ఉద్ఘాటించారు. రేవంత్ రెడ్డే ఐదేళ్లు సీఎంగా ఉండాలని... అప్పుడే కాంగ్రెస్ ఇరవై ఏళ్ల పాటు అధికారంలోకి రాదని విమర్శించారు. సమయం వచ్చినప్పుడు ప్రజలే కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. తమ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చెప్పింది అక్షర సత్యమని అన్నారు. ప్రజలు తమ దగ్గరకు వచ్చి ఆక్రోశాన్ని వ్యక్తం చేస్తున్నారని మాత్రమే ప్రభాకర్‌రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించాలనే ప్రజలే కోరుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. పార్టీ ఫిరాయింపులను మొదలు పెట్టిందే కాంగ్రెస్ అని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఆయారాం గయారాం సంస్కృతిని ఇందిరాగాంధీ తీసుకువచ్చారని గుర్తుచేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఎక్కడ ఉన్నారో వారికే తెలియటం లేదని చెప్పారు. ఏ పార్టీలో ఉన్నారని అడిగితే .. తనకేం తెలుసని కడియం శ్రీహరి అంటున్నారని.. ఆయన ఏ పార్టీలో ఉన్నారో అంత అయోమయంగా ఉందని మాజీ మంత్రి కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు డైరెక్షన్స్‌ను స్వాగతిస్తున్నామని అన్నారు. వందల ఎకరాల్లో పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరణ చేస్తారో రేవంత్ ప్రభుత్వాన్ని చెప్పాలనటం సంతోషకరమని అన్నారు. సుప్రీంకోర్టు డైరెక్షన్ తర్వాత ఇంకో ముఖ్యమంత్రి అయితే రాజీనామా చేసి పోయేవారని.. రేవంత్ రెడ్డి కాబట్టి దులుపుకుని పోతున్నారని విమర్శించారు. ఇది హెచ్‌సీయూ విద్యార్థులు, ప్రొఫెసర్ల విజయమని మాజీ మంత్రి కేటీఆర్ అభివర్ణించారు. హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించాలని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. లేకపోతే మోదీకి కూడా కాంగ్రెస్ కుంభకోణంలో వాటా ఉందని నమ్మాల్సి వస్తుందని తెలిపారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టు జడ్జితో విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ డైలాగులు కొడితే సరిపోదని... విచారణ జరిపించాలని కోరారు మోదీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు చేశారు. కేంద్రం తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని అన్నారు. తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూళ్లు చేస్తున్నారని ఏడాది క్రితం మోదీ అన్నారని గుర్తుచేశారు. ఏడాదికి ఒకసారి మాత్రమే కాంగ్రెస్ సర్కార్‌పై మోదీ మాట్లాడుతున్నారని అన్నారు. ప్రవచనాలు చెబుతున్న మోదీ.. రేవంత్ ప్రభుత్వంపై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. రూ. 10వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే విచారణ జరపాల్సిందేనని మాజీ మంత్రి కేటీఆర్ పట్టుపట్టారు. హెచ్‌సీయూలో ఏ సమస్య ఉన్నా వస్తానని రాహుల్ గాంధీ గతంలో చెప్పారని.. ఇప్పుడు ఎక్కడ ఉన్నారని నిలదీశారు. చెరువును తాకట్టు పెట్టిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని ఆరోపణలు చేశారు. ఏఐ వీడియోలు లేవన్న జస్టిస్ గవాత్ మీద కూడా రేవంత్ రెడ్డి కేసులు పెట్టగలరని అన్నారు. ఇప్పుడు ఐఏఎస్, ఫారెస్ట్ అధికారుల వంతు అయిందని.. ఆ తర్వాత పోలీస్ అధికారుల వంతు వస్తుందని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి సొంత సైన్యం మాదిరి పనిచేస్తోన్న కొంతమంది పోలీస్ అధికారులు మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. అక్రమ కేసులు పెడుతున్న పోలీస్ అధికారులపై సుప్రీంకోర్టుకు వెళ్తామని తెలిపారు. తప్పు చేస్తోన్న పోలీస్ అధికారులు ఊచలు లెక్కపెట్టక తప్పదని వార్నింగ్ ఇచ్చారు. ఫార్ములా ఈ రేసు కేసు వ్యవహారంలో అధికారులను తాను బలిపశువులను చేయలేదని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో అధికారులు బలిపశువులు అవుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు చేశారు.

## తెలంగాణలో రైతుల కోసం కొత్త చట్టం..

మొదటి పేజి తరువాయి




నారాయణపేట జిల్లా: భూ భారతి చట్టంతో రైతుల అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం) నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామంలో భూభారతి పోర్టల్, రెవెన్యూ సదస్సు, గ్రామసభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎన్ని ఇబ్బందులు ఎదురైన అమలు చేసేందుకు ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆటంకాలు తెచ్చినా ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు.

కేసీఆర్ తెచ్చిన ఆ చట్టంతో కన్నీళ్లు...

2020లో గత కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన రెవెన్యూ చట్టం రైతులను కన్నీళ్లు పెట్టించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సైతం భూభారతి చట్టాన్ని పరోక్షంగా అభినందిస్తున్నారని అన్నారు. పేదవాడికి అండగా ఉండేలా ఈ చట్టం తెచ్చామని చెప్పారు. దేశానికి ఈ చట్టం ఆదర్శం కాబోతుందని ఉద్ఘాటించారు. రైతులు దరఖాస్తు కోసం డబ్బులు ఖర్చు చేయాల్సిన పనిలేదని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిలోని తప్పులను ఆడిటింగ్ చేసి అసలైన రైతులకు మేలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ అధికారిని నియమిస్తున్నామని.. తద్వారా కోర్టులో లేని రైతుల అన్ని సమస్యలకు భూ భారతితో పరిష్కారం దొరుకుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

పకడ్బందీగా భూ రికార్డులు...

మొదటి విడతలో 6 వేల లైసెన్స్ సర్వేయర్లను నియమిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వచ్చే నెల 2వ తేదీలోపు వారికి శిక్షణ ఇచ్చి భూ రికార్డులు పకడ్బందీగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మే ఒకటో తేదీ నుంచి కలెక్టర్లు ప్రతి మండలంలో ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. వచ్చే నెల 2వ తేదీ నుంచి 28 జిల్లాల్లో ఒక్కొక్క మండలం చొప్పున భూ భారతి చట్టం అమలు చేస్తామని ప్రకటించారు. జూన్ 2వ తేదీ నుంచి తెలంగాణ వ్యాప్తంగా భూభారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్షాలు కూడా ఈ చట్టంతో వారి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం అమలు జరిగిన తర్వాత ఈ చట్టాన్ని అభినందించకుంటే ప్రతిపక్షాలకు వచ్చే ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి

## అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు

అమరావతి: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రతిష్ఠాత్మక వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 'యంగ్ గ్లోబల్ లీడర్' -2025 గా ఎంపికైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆయన రామ్మోహన్ నాయుడికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రామ్మోహన్ నాయుడికి లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు పట్ల చంద్రబాబు స్పందిస్తూ, ఇది రామ్మోహన్ నాయుడి అంకితభావం, కృషి, దార్శనికతకు లభించిన సరైన గౌరవమని కొనియాడారు. "యువ వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అతి చిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి, ఇప్పుడు ప్రపంచ వేదికపై 'యంగ్ గ్లోబల్ లీడర్'గా గుర్తింపు పొందడం తెలుగువారందరికీ గర్వకారణం" అని పేర్కొన్నారు. రామ్మోహన్ నాయుడి నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవ పట్ల నిబద్ధత యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన ప్రశంసించారు. ఈ గుర్తింపుతో రామ్మోహన్ నాయుడు దేశానికి, రాష్ట్రానికి మరింత సేవ చేసేందుకు ఉత్తేజితుడవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయడంలో కీలక పాత్ర పోషించాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

### అమరావతికి వస్తున్న మోదీ...

## ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తర్వాతే రావాలి

మొదటి పేజి తరువాయి



అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనని ఆమె అన్నారు. ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టారని... ఇప్పుడు మళ్ళీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శించారు. చివరకు ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అమరావతిని 'మోదీ శంకుస్థాపనల ప్రాజెక్ట్' కింద మార్చేశారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాజధాని నిర్మాణంపై బీజేపీ చేస్తున్నది ఘరానా మోసమని షర్మిల అన్నారు. ఏపీకి బీజేపీ ద్రోహం చేస్తోందని విమర్శించారు. పోలవరం ఎత్తు తగ్గించి తీరని అన్యాయం చేసి.. రూ. 15 వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. నిజంగా అమరావతిపై మోదీకి చిత్తశుద్ధి ఉంటే 9 ఏళ్లు గాడిదలు కాశారా? అని ప్రశ్నించారు. రాజధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా? ఒక్క రూపాయి నిధులైనా అమరావతికి కేటాయించారా? త్రీడీ గ్రాఫిక్స్ అమలు సంగతేంటని చంద్రబాబును ప్రశ్నించారా? గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా? ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు? అమరావతి రైతుల ఉద్యమం ఢిల్లీ దాకా పాకితే కనీసం స్పందించలేదు.. ఎందుకు? ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని రాజధాని శంకుస్థాపనకు వస్తున్నారో మోదీ సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. 10 ఏళ్లు దాటినా రాష్ట్రానికి రాజధాని లేదంటే... ఇందుకు ప్రధాన ముద్దాయి ఏ1 మోదీ, ఏ2 చంద్రబాబు, ఏ3 జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. "ఏపీ నూతన రాజధాని నిర్మాణం విభజన హామీలలో ఒకటి. కేంద్రమే పూర్తి నిధులతో నిర్మించాల్సిన ప్రాజెక్ట్. ఆంధ్రుల రాజధాని అమరావతికి పూర్తి స్థాయి నిధులు ప్రకటన చేయాలి. 10 ఏళ్లు ప్రత్యేక హెూదా ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. వైజాగ్ స్టీల్ ప్లాంటును సెయిల్ లో విలీనం చేయడంతో పాటు, కడప స్టీల్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు లాంటి పెండింగ్ విభజన హామీలపై మీ వైఖరి తేల్చాలి. పోలవరం ఎత్తు 45 మీటర్లా? లేక 41 మీటర్లకే పరిమితమా? వీటిపై అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న మోదీ క్లారిటీ ఇవ్వాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

## ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

మొదటి పేజి తరువాయి




ఈ క్రమంలో, ఏపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేసింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఇందుకు సంబంధించిన గెజిట్‌ను న్యాయశాఖ జారీ చేసింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు ఇచ్చారు. ఇక, ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఇటీవల మీడియాకు తెలిపారు. గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు ఆయన వివరించారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

గ్రూప్-1 (1% రిజర్వేషన్)

ఈ గ్రూపులో రెల్లి కులంతో పాటు మొత్తం 12 ఉపకులాలు ఉన్నాయి. వీటికి కలిపి 1 శాతం రిజర్వేషన్‌ను కేటాయించారు.

ఈ గ్రూపులోని ఉపకులాలు: బవురి, చచాటి, చండాల, దండాసి, డొమ, ఘాసి, గొడగలి, మెహతర్, పాకీ, పామిడి, రెల్లి, సాప్రు.

గ్రూప్-2 (6.5% రిజర్వేషన్

మాదిగ కులంతో పాటు మొత్తం 18 ఉపకులాలను గ్రూప్-2గా వర్గీకరించారు. ఈ గ్రూపునకు 6.5 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి.

ఈ గ్రూపులోని ఉపకులాలు: అరుంధతీయ, బిందల, చమార్, చంభార్, దక్కల్, ఢోర్, గొదారి, గోసంగి, జగ్గాలి, జంబువులు, కొలుపులవాండ్లు, మాదిగ, మాదిగ దాసు, మాంగ్, మాంగ్ గరోడి, మాతంగి, సమగార, సింధోలు.

గ్రూప్-3 (7.5% రిజర్వేషన్)

మాల కులంతో పాటు అత్యధికంగా 29 ఉపకులాలు ఈ గ్రూపులో ఉన్నాయి. గ్రూప్-3కి అత్యధికంగా 7.5 శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది.

ఈ గ్రూపులోని ఉపకులాలు: ఆది ద్రవిడ, అనముక్, అరయ మాల, అర్వ మాల, బారికి, బ్యాగర, చలవాది, ఎల్లమలవార్, హెూలేయ, హెూలేయ దాసరి, మదాసి కురువ, మహర్, మాల, మాల దాసరి, మాల దాసు, మాల హన్నాయి, మాలజంగం, మాల మస్తి, మాల సాలె, మాల సన్యాసి, మన్నే, మండల, సంబన్, యాతల, వల్లువన్, ఆది ఆంధ్ర, మస్తి, మిట్టా అయ్యలవార్, పంచమ.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## : ఘనంగా గుంటూరు 56 వ డివిజన్ కార్పొరేటర్ ఆయిశెట్టి శ్రీనివాసరావు(మార్కెట్ శ్రీను) జన్మదిన వేడుకలు.






( జనం రిపోర్టర్ ) : గుంటూరు పట్టణం నెహ్రు నగర్ 56 వ డివిజన్ కార్పొరేటర్ ఆయిశెట్టి శ్రీనివాసరావు (మార్కెట్ శ్రీను) జన్మదిన వేడుకలను యర్రగోపు వాసు ఫ్రెండ్స్ సర్కిల్ మరియు ఫ్రెండ్స్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు వైభవంగా నిర్వహించడం జరిగింది.... ఈ వేడుకులకు ముఖ్యతిది గా ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారు, జనసేన పార్టీ కార్పొరేటర్ లు నిమ్మల వెంకటరమణ , ఇర్రి సాయి , సంకూరి శ్రీనివాస్, వాసు, నాగేశ్వరావు,టీడీపీ నాయకులు గుడిపల్లి వాణి , యర్రగోపు నాగేశ్వరావు, బీజేపీ నాయకులు విజ్జి, కూటమి నాయకులు, వార్డ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు....

## కోరలు చాస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల మాఫియా గిరిజన విద్యార్థులే టార్గెట్



వేలేరుపాడు ( జనం రిపోర్టర్ ) : వేలేరుపాడు, కుక్కునూరు మండల్లాలోని పేద గిరిజన విద్యార్థులే కొన్ని విద్యాసంస్థల టార్గెట్ గా కనపడుతుంది, పక్క మండలాల్లోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ముంపు మండలాల్లో ఇటీవల పదవ తరగతి, ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఈ విద్యాసంస్థలకు చెందిన కొంత మంది గ్రూప్లుగా వచ్చి పాస్ చేయించే బాధ్యత మాది, ఎటువంటి ఫీజ్ లు ఎక్కువగా కట్టించుకోము అని మాయ మాటలు చెప్పడం, తీరా ఎగ్జామ్స్ కి వచ్చేసరికి హాల్ టికెట్స్ ఇవ్వమని, ఫీజ్ కడితేనే ఇస్తాం అని పెద్ద ఎత్తున కట్టించుకున్న తరువాత నే పరీక్షలకు అనుమతించడం పరిపాటుగా మారింది, ఇంకో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే అసలు కళాశాలకు రాకపోయినా పర్లేదని చివరకు వచ్చి పరీక్షలు రాయవచ్చని ఇదొక ఆఫర్ పెట్టడం, తీరా వచ్చాక వీరికి వచ్చే ఫీజు రియిమ్ బర్స్ మెంట్ కూడా కళాశాల అకౌంట్ కే పోతుంది,పైగా కొన్ని కళాశాలల్లో అయితే ఆశ్చర్యకరంగా సబ్జెక్టు లకు సరిపడా లెక్చరర్లు లేకుండానే కళాశాల లను నెట్టుకొస్తున్న వైనం, కొన్ని చోట్ల ఒకరిద్దరు లెక్చరర్ లను పెట్టి కాలం వెళ్ళదీస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు,ఆఖరికి చదువు పూర్తి అయ్యి బైటికి వస్తే వాళ్ళిచ్చే విద్యార్హత పత్రాలు నాలుక గీసుకోవడానికి కూడా పని చేయని పరిస్థితి,మరో విచిత్రం ఏమిటంటే కంప్యూటర్ ల్యాబ్ లు లేకుండానే విద్యార్థుల వద్ద నుండి ఫీజ్ లు వసూలు చేస్తున్నారు, తీరా చదువు పూర్తియ్యాక విద్యార్థులకు ఇచ్చే విద్యార్హత పత్రాలు ఇవ్వడానికి కొన్ని కళాశాలల యాజమాన్యం పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు, చదువులు ఇలా ఉంటే చదువు అనేది పత్రాలకే పరిమితం కానీ విద్యార్థుల భవిష్యత్ కి ఏ మాత్రం ఉపయోగం లేదు,సరైన నైపుణ్యం లేని చదువు ఎంత ఉన్నా నిరుపయోగమే,ప్రభుత్వ విద్యాసంస్థల్లో అయితే ఎటువంటి సమస్యలు ఉండవు, ప్రైవేట్ విద్యాసంస్థల మల్లె ప్రభుత్వ విద్యాసంస్థలు కూడా ధీటుగా ప్రచారం చేసుకుంటున్నాయి ఈ మధ్య కాలంలో,విద్యార్థులు కూడా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, వారి బంగారు భవిష్యత్ కి బాటలు వేసుకోవాలి.

## వేట నిషేధ భృతి రూ.20,000 లకు పెంపు మత్స్యకారుల సంక్షేమంమే ప్రభుత్వ ఆశయం

### ఆక్వారంగం అభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళికలు

### రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్




రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఆశయమని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు ఇచ్చిన హామీల మేరకు వేట నిషేధ సాయం రూ.10,000 రూపాయల నుండి. రూ.20,000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. పెంచిన సాయాన్ని ఈనెల 26వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా మత్స్యకారులకు అందజేయనున్నట్లు చెప్పారు. ఆక్వారంగా అభివృద్ధికి మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు చెప్పారు. వేట నిషేధ సమయంలో మత్యకారులను ఆర్థికంగా ఆదుకోవాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపల వేట నిషేధ భృతిని రూ.20 వేలు అందజేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,23,519 మంది మత్యకార లబ్ది దారులకు రూ. 247.04 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో ఈనెల 26వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు జమ చేయనున్నట్లు చెప్పారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న 12060 మంది మత్యకార లబ్ది దారులకు రూ.25.2 కోట్ల రూపాయల సాయం అందుతుందన్నారు. మత్స్యకారులు మెరుగైన జీవనం సాగించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు. ఆక్వా సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ పై సబ్సిడీ, వేటసాగించే బోట్లకు సబ్సిడీ ధరలకు డీజిల్ అందిస్తుందన్నారు.డీజిల్ పైన ఉన్న సబ్సిడీని బంకుల ద్వారా వెంటనే మత్యకారులకు చెల్లించేలా ఏర్పాటులు చేశామన్నారు. చేపల వేట చేస్తూ ప్రమాదం జరిగి నీటిలో పడి మరణించిన మత్యకారులకు రూ.10 లక్షల బీమాను ప్రభుత్వం అందజేస్తున్నారు. దేశంలోనే రెండవ అతి పెద్ద తీరప్రాంతం 974 చ.కి తడ నుండి ఇచ్ఛాపురం వరకు ఉన్న మన రాష్ట్ర మత్యకారుల సంక్షేమానికి కోట్ల రూపాయల నిధులతో రాష్ట్రంలో ఫిషింగ్ హార్బర్లు, ఆక్వా హబ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే రూ.451 కోట్ల రూపాయల తో నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. అడవులదీవి పంచాయతీ పరిధిలోని దిండి గ్రామంలో దేశంలోనే మొట్టమొదటి ఆక్వా పార్కు నిర్మాణానికి రూ.125 కోట్ల రూపాయల నిధులతో 280 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించేందుకు భూ సేకరణ జరిగిందన్నారు. ఆక్వా పార్క్ ఏర్పాటుతో ప్రత్యక్షగాను, పరోక్షంగాను సుమారు 21 వేల మంది మత్యకారులకు జీవనోపాధి కలుగుతుందన్నారు. ఇక్కడ నుండే ఆక్వారంగానికి కావలసిన సీడ్, ఫీడ్ లభించటం ద్వారా మరో 10 వేల ఎకరాలలో ఆక్వా సాగు విస్తరిస్తుందని వివరించారు. ఆక్వా రంగం అభివృద్ధితో మత్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను. అమలు చేస్తుందని చెప్పారు.

## పేదవాడి సొంత ఇంటి కల నెరవేరాలి..సిపిఐ








పొన్నూరు ఏప్రిల్ 17.జనం రిపోర్టర్:భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ పొన్నూరు నియోజకవర్గం ఆధ్వర్యంలో గురువారం పొన్నూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిరసన చేపట్టిన కార్యక్రమానికి గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు పట్టణాలలో 2 సెంట్లు, పల్లెలలో 3 సెంట్లు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. గత ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణాలలో 2 సెంట్లు ,పల్లెలో 3 సెంట్లు ఇవ్వటంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడమే కాకుండా మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం చేసి, జీవో విడుదల చేసిందన్నారు .ఆ జీవో ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ కార్యాలయం లో వ్యక్తిగత అర్జీలు సమర్పించారు.పేదవాడి పక్షాన ఎర్ర జెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా భూమిలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ,రైతులకు సాగు భూములు పంచి పెట్టిన ఘనత సిపిఐ కే దక్కుతుందన్నారు .ఈ కార్యక్రమంలో గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, ఎల్లమ్మ ,శారద మదీనా ,షకీల ,యశోద ,సారమ్మ ,పద్మావతి, రత్నకుమారి , సిపిఐ పార్టీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## నాటక రంగంలో అంచలంచెలుగా ఎదిగి ఎన్నో అవార్డులు సాధించిన లుక్కా సోమేశ్



నిజాం పట్నం ( జనం రిపోర్టర్ ) : నాటక రంగం అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్ర మరియు ఇతర రాష్ట్ర ప్రాంతాలలో నాటక ప్రదర్శనలు చేసి ఎంతో గుర్తింపు తెచ్చుకుని ఎన్నో అవార్డులు, రివార్డులు, సన్మానాలు పొంది ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక శ్రీకందుకూరి విశిష్ట పురస్కారాన్ని అందుకున్న నిజాంపట్నం మండలం బొర్రావారి పాలెం గ్రామానికి చెందిన లుక్కా సోమేశ్ గారు రాష్ట్ర ప్రభుత్వం నిన్న బుధవారం విజయవాడలో తుమ్మల పల్లి కళాక్షేత్రంలో కందుకూరి వీరేశలింగం పంతులు గారి 177 వ జయంతి పురస్కరించుకొని నాటకారంగంలో అత్యున్నత సేవలు అందిస్తూన్నా కళాకారులు, సాంకేతిక నిపుణులు, రచయితలు, దర్శకులు, తెలుగు నాటకరంగం దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మరియు జిల్లాస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక మరియు విశిష్ట పురస్కారాలను ప్రధానం చేసింది దానిలో భాగంగా మన నిజాంపట్నం మండలం బొర్రవారిపాలెం గ్రామానికి చెందిన కళాల కాణాసచి తెనాలి కార్యవర్గ సభ్యులు లుక్కా సోమేశ్ 35 సంవత్సరాల తన నాటక రంగంలో కొనసాగుతూ బహుమతులు, పురస్కారాలు అందుకున్నా లుక్కా సోమేశ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు సాంస్కృతిక టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ కి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కి ఆయనతోపాటు అవార్డుల కమిటీ చైర్మన్ బొర్రా సాయి మాధవ్, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాటక రంగాల్లోనిలి అనిలిఅంచలంచెలుగా ఎదిగి అవార్డులు, రివార్డులు, సాధించిన లుక్కా సోమేష్‌లి సత్కరించి అభినందనలు తెలిపిన అనగాని శివప్రసాద్ , బీసీలి సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు జడ్పిటిసిలి సభ్యులు నర్రా సుబ్బయ్య , రేపల్లెనియోజకవర్గ తెలుగులి యువత అధ్యక్షులు కొలసాని రాము గారు, మరియులి ఎంపీటీసీ బొర్రా సురేంద్ర , జనసేన మండల పార్టీ అధ్యక్షులు నరేష్ యాదవ్‌లి స్థానిక సర్పంచ్ కేశన ముత్యాలమ్మ సోమయ్య బీసీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## పుట్టినరోజు వేడుకను సేవా కార్యక్రమంగా మలిచిన మేడిద నరేష్ గారి కుటుంబం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, కొండుకుదురు గ్రామానికి చెందిన శ్రీ మేడిద నరేష్ గారు, తన ధర్మపత్ని శ్రీమతి సత్యవాణి గారి పుట్టినరోజును ఈసారి ఎంతో విలక్షణంగా జరిపారు. సంప్రదాయ వేడుకలకు బదులుగా, ఈ పుట్టినరోజును సేవా కార్యక్రమంగా మలచాలని ఆయన కుటుంబం నిర్ణయించింది.ఈ సందర్భంగా, హోప్ ఫౌండేషన్ ద్వారా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి భోజన పంపిణీ చేయమని భోజనం అందజేయడం జరిగింది. అదేవిధంగా, పొదిలి కాలేజీ రోడ్డులో ఉన్న నిరుపేదల మధ్యలో శ్రీమతి సత్యవాణి గారి పేరుమీద కేక్ కట్ చేసి, వారందరికీ చక్కటి భోజనం అందించారు.ఈ గొప్ప కార్యక్రమంలో పాల్గొన్న నిరుపేదలు, శ్రీమతి సత్యవాణి గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని దీవించారు.ఈ సేవా కార్యక్రమంలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మ రెడ్డి, శ్రీను, రాధా తదితరులు పాల్గొన్నారు.

## "ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ యువత వినియోగించుకోవాలి"- ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్



( జనం రిపోర్టర్ ) : ఏప్రిల్ 17: భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ కార్పోరేట్ అఫైర్స్ అధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ ను అనకాపల్లి జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ పిలుపునిచ్చారు. గత సంవత్సర బడ్జెట్ సమావేశాలలో ప్రకటించిన పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ ద్వారా కార్పొరేట్ వాతావరణంలో ప్రముఖ కంపెనీల అధ్వర్యంలో యువతకు నైపుణ్య శిక్షణ అందించే లక్ష్యంగా పెట్టుకుంది. 21-24 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత కోసం 1.25 లక్షల ఇంటర్న్‌షిప్‌లను అందించాలనే లక్ష్యంతో 'పైలట్ ప్రాజెక్ట్' ప్రారంభమైంది. పథకం యొక్క వివరాలు పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేకమైన యాప్ డౌన్లోడ్ చేసుకుని యువత తమ పేరును నమోదు చేసుకోవచ్చు. దరఖాస్తు ప్రక్రియ 22 ఏప్రిల్ 2025 వరకు కొనసాగుతుంది. ఈ ఇంటర్న్‌షిప్ కు ఎంపికైన ప్రతి ఒక్కరికీ నెలవారీ భత్యంగా 5000 రూపాయలు, వన్-టైమ్ గ్రాంట్‌గా రూ.6000 లతో పాటు, బీమా కవరేజీ కూడా అందించబడుతుంది. వికసిత్ భారత్ లో భాగంగా ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో యువతకు సాధికారత కల్పించడం ఈ పథక లక్ష్యం. కనుక అనకాపల్లి పార్లమెంటరీ నియోజక వర్గం లోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీ బంగారు భవిష్యత్తుకు బాటను సుగమం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాని, అనకాపల్లి జిల్లా లోని సంబంధిత శాఖ అధికారులు కూడా ఈ పథకంపై జిల్లాలోని యువతకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ప్రత్యేకంగా అభ్యర్ధిస్తున్నానని, ఎంపీ సి.ఎం. రమేష్ తెలిపారు. // అనకాపల్లి ఎంపీ కార్యాలయం వారిచే జారీ చేయబడినది //

## నెల్లూరులో ట్రై సైకిళ్ల కర్మాగారాన్ని ప్రారంభించాలి షేక్ కాలేషా..




పొదిలి ( జనం రిపోర్టర్ ) : ఈరోజు నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు సర్వేపల్లి శాసనసభ్యులు శ్రీయుత. సోమిరెడ్డి. చంద్రమోహన్ రెడ్డి గారినీ క్యాంపు కార్యాలయంలో కలిసిశ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మహమ్మద్ అయూబ్ గారి వలన దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చర్యలు తీసుకోవాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా..వివరాలలోకి వెళితే..శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మొహమ్మద్ అత్తర్ అయూబ్ గారి నిర్లక్ష్యపూరిత ప్రవర్తనవలన జిల్లాలోని దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గతంలో కూడా పలుమార్లు తమరికి విన్నవించిన వెంటనే స్పందించి సంబంధిత అధికారికి వైఖరి మార్చుకోమని ఆదేశాలు ఇచ్చిన నేటికి దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు. గత 40 సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాతో పాటు చుట్టుపక్కనున్న పలు జిల్లాలకు ట్రై సైకిళ్లను తయారుచేసి పంపిణీ చేసిన ఘనత నెల్లూరు దివ్యాంగుల కార్పొరేషన్ అధికారులదే కానీ ఆ ప్రతిష్ట ఇప్పుడు మసక బారిపోయింది. ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు దివ్యాంగుల పట్ల సానుకూల వైఖరి చూపిస్తూ కోట్ల రూపాయల నిధులను అందజేస్తున్న ఇలాంటి అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. స్వయంగా తమరే గతంలో రెండు సార్లు దివ్యాంగులను ఇబ్బందులు పెట్టకుండా ట్రై సైకిళ్లు తయారుచేసే కర్మాగారాన్ని పునః ప్రారంభించమని చెప్పినా నిధులను విడుదల చేపించిన నేటికీ నెల్లూరు జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించి ట్రై సైకిళ్లు తయారు చేయకుండా అడ్డుకుంటున్నారు. కనుక తమరు వెంటనే స్పందించి ట్రై సైకిళ్లు తయారు చేసి అర్హులైన దివ్యాంగులకు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. అలాగే మరొక ముఖ్య విషయం ఏమిటంటే ఈ అసమర్థ అసిస్టెంట్ డైరెక్టర్ గారి వలన దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ కాకుండా గత రెండు సంవత్సరాల నుండి అర్హులైన దివ్యాంగులకు అన్యాయం జరుగుతుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిధులతో జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్. హెచ్. ఎఫ్. డి. సి) ద్వారా ప్రస్తుతం ఇచ్చే రుణాలలో కూడా పలు అవకతవకలు జరిగాయి వాటి మీద కూడా విచారణ జరిపించి అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకొని నెల్లూరు జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గారిని బదిలీ చేపించి సమర్థత గల అధికారిని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జాతీయ నాయకురాలు కూనపరెడ్డి. అరుణ, సునీల్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు..

## డి వి శంకర్రావును ఘనంగా సన్మానించిన మిమ్స్ డాక్టర్ బాలనర్సింహుడు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి

ఎటపాక ( జనం రిపోర్టర్ ) : ఖమ్మంలో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు కు మాస్టర్ టీం ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకోగా, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన 72 సంవత్సరాలు వయసున్న మరియు బైపాస్ సర్జరీ చేయించుకున్న కూడా లెక్కచేయకుండా రెండు జిల్లాల బెంచ్ ప్రెస్ స్థాయి పోటీలలో డివి శంకర్రావు మాస్టర్ 4 విభాగంలో 83 కేజీల కేటగిరీలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించడం జరిగింది ఈ బంగారు పతకం సాధించిన డివి శంకర్రావు ని మిమ్స్ హాస్పటల్ కి చెందిన డాక్టర్ బాల నరసింహుడు ఈరోజు సిటీ స్టైల్ జిమ్ లొ ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ బైపాస్ సర్జరీ అయిన కూడా 72 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి 60 కేజీలు ఎత్తి బంగారు పతకం సాధించడం పట్ల వారు మిగతా వారి అందరి పట్ల ఆదర్శంగా నిలిచారు అని తెలిపారు. ఇది చాలా గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిమ్స్ డాక్టర్ బాల నరసింహుడు, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి, జాయింట్ సెక్రెటరీ గుగులోతు శోభ నాయక్ నక్క కిషోర్ మరియు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కె విద్యార్థి మిత్ర పథకం స్టాక్ పాయింట్ ను తనిఖీ .





పొన్నూరు ఏప్రిల్ 17. జనం రిపోర్టర్ :గుంటూరు జిల్లా పొన్నూరు మండలములోని సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్ధి మిత్ర పథకంలో భాగముగా 1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, బ్యాగ్, షూ, బెల్ట్,నోట్ పుస్తకాలు,డిక్షనరీ పొన్నూరు మండల స్టాక్ పాయింట్ నిడుబ్రోలు జడ్పీ పాఠశాలను గుంటూరు జిల్లా సమగ్ర శిక్ష ఆఫీసు సీఎంఓ డి . అనిల్ గురువారం తనిఖీ చేశారు. మండల పరిధిలోని పాఠశాల విద్యార్థులకు తరగతులు వారీగా వచ్చిన మిత్ర పథకం వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు.మండల విద్యా శాఖాధికారి-2 కే.శ్రీనివాస రెడ్డి , జడ్పీ నిడుబ్రోలు స్కూల్ హెచ్ఎం జె .శివలక్ష్మి , సిఆర్ఎంటి లు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్, పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవిత గతిని మార్చేది చదువు మాత్రమే ప్రేరణాత్మక వక్త (మోటివేషనల్ స్పీకర్ )ఆకెళ్ళ రాఘవేంద్ర



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : విద్యార్థి జీవితాన్ని గతిని మార్చేది చదువు మాత్రమే అని ప్రముఖ ప్రేరణాత్మక వక్త (మోటివేషనల్ స్పీకర్) అఖిల రాఘవేంద్ర అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలో ని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన (ఎం. వి. రామన్ హై స్కూల్ సిబిఎస్ఈ) పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ జీవితంలో 10వ తరగతి అత్యంత కీలకమని పదవ తరగతి తర్వాత విద్యార్థి నెగిటివ్ థింకింగ్ కాకుండా పాజిటివ్ థింకింగ్ తో ఆలోచించి తమ జీవితాలను ఉన్నత స్థాయికి మలుచుకోవాలని సూచించారు. గంటన్నర సేపు ఆయన విద్యార్థులకు మోటివేషన్ తరగతులను బోధించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఓ మంచి దేశ పౌరునిగా పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఆయన క్లాసు చెబుతున్నంత సేపు హాల్లో విద్యార్థులు చప్పట్లు కొడుతూనే ఉన్నారు. అనంతరం పాఠశాల మొగిలి శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇదే పాఠశాలకు ఒక సెలబ్రిటీగా రావాలని రాఘవేంద్ర చెప్పడం తనకు ఎంతో నచ్చింది అన్నారు మోటివేషనల్ స్పీకర్ సందేశాన్ని విద్యార్థులు తూచా తప్పకుండా పాటించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు గురువులకు తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు తమ విద్యార్థులు చదువుపై విద్యార్థుల ప్రవర్తన పై ప్రసంగించారు. 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆకెళ్ళ రాఘవేంద్ర పాఠశాల యాజమాన్యం తరఫున శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హాన్సి శ్రీధర్ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పేరుకే ఫైబర్ నెట్ -సేవలు మాత్రం శూన్యం



వేలేరుపాడు ( జనం రిపోర్టర్ ): రాష్ట్రం లోని ప్రతి మారు మూల ప్రదేశానికి ఫైబర్ నెట్ సేవలను అందించాలనే సదుద్దేశం తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏపీ ఫైబర్ ను ప్రవేశ పెట్టింది, కానీ కొన్ని మండలాల్లోని ఫైబర్ నెట్ సేవలు అసలు పేరుకే అన్నట్టు తయారైనది, వేలేరుపాడు మండల కేంద్రంలోని తాట్కూరుగొమ్ము, రేపాకగొమ్ము, మేడేపల్లి, రామవరంలోని సచివాలయల్లో గత మూడు నెలలుగా ఫైబర్ నెట్ సేవలు నిలిచిపోయాని, ఒకవేళ సిగ్నల్ వచ్చినా కొంత సేపే పరిమితం అవుతుంది తప్ప పూర్తిగా ఉపయోగ పడట్లేదు, సచివాలయాలకు ఎటువంటి ఉపయోగం లేకుండా పోతుంది, మేడేపల్లి మొదలైన సచివాలయాల్లో ప్రైవేట్ నెట్ నే ప్రత్యామ్నయం గా వాడుకోవాల్సి వస్తుంది,అని సచివాలయం ఉద్యోగస్తులు చెప్పున్నారు, కోయిదా, కట్కూరు సచివాలయానికి సంబందించిన పనులు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోనే పూర్తి చేస్తున్నట్లు ఎమ్ పీ డి ఓ శ్రీహరి ఒక ప్రకటన లో తెలియజేసారు, ఫైబర్ నెట్ వైర్ లు కన్నాయి గుట్ట మొదలుకుని కోయిదా వరకు ఎక్కడ పడితే తెగిపోయి , కొంత మేర వైర్ ఉంది, బోళ్లపల్లి గ్రామ శివారులో వైర్ మొత్తం తెగిపోయి ఎక్కడ పడితే అక్కడ రహదారి వెంబడ పడి పోయి ఉంది, అసలు ఆ లైన్ ను ఎందుకు వేలేరుపాడు మండల కేంద్రం నుండి కోయిదా వరకు తీసుకువెళ్లారో తెలియదు, నిరుపయోగంగా ఉంది, ఎక్కడ చూసిన ఫైబర్ నెట్ కేబుళ్ళే రహదారికి అడ్డంగా దర్శనమిస్తున్నాయి, ఫైబర్ నెట్ కోసం వేసిన స్తంభాలు రహదారి మీదకి వంగి పోయి ఎప్పుడు ఎవరి మీద పడి ప్రాణాలు కోల్పోతారో అని ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,మండల వ్యాప్తంగా సుమారు యాభై వరకు స్తంభాలు వంగి పోయి ఉండటం గమనార్హం,ఇప్పటికైనా సంబంధిత అధికారులు త్వరగా స్పందించి ఫైబర్ నెట్ స్తంభాలను, కేబుళ్లను సరిచేయించి సేవలను ప్రజలకు అందిస్తే బావుంటుందని మండల ప్రజల అభిప్రాయం.

## ఈ వ్యర్థాల వల్ల పర్యావరణానికి ప్రమాదం




రేపల్లె ( జనం రిపోర్టర్ ): ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉందని తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వ్యర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇళ్లల్లో ఉపయోగించే ఎలక్ట్రానిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడవేయడం వలన అందులో ఉండే సీసం, కాడ్మియం వంటి లోహాల పర్యావరణానికి హాని కలిగిస్తాయని చెప్పారు. నీరు, నేల కాలుష్యానికి గురై మనుషులకు శ్వాసకోశ, మూత్రపిండాల వ్యాధులు సంభవించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. మునిసిపల్ కమీషనర్ కె.సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో పనికిరాకుండా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను బాధ్యతాయుతంగా డిస్పో చేయాలని సూచించారు. పనికిరాని కంప్యూటర్లు, మానిటర్లు, ప్రింటర్లు, టివి లను బయట పారవేయకుండా పురపాలక పారిశుధ్య సిబ్బందికి అందచేసినట్లయితే, ఎలక్ట్రానిక్ వేస్ట్ ను రీయూజ్, రీసైకిల్ చేయటానికి అవకాశం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో యం.పిడి.ఓ. యం. శోభారాణి, సబ్ రిజిస్ట్రార్ బి. కిషోర్ కుమార్, సబ్ ట్రెజరీ ఆఫీసర్ యస్.మల్లిఖార్జునరావు శానిటరి ఇన్స్పెక్టర్ ఏ. రామచంద్రరావు మరియు శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## చలో వరంగల్ రజతోత్సవ పోస్టర్ విడుదల

### పెదోళ్ల ప్రభాకర్ అధ్యక్షతన చేవెళ్ల మండల మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ 25 వసంతాల పండగ పోస్టర్ విడుదల



రంగారెడ్డి జిల్లా జనం న్యూస్ ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ చేతుల మీదుగా పోస్టర్ నీరంగారెడ్డి జిల్లా ,డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణ రెడ్డి గారికి,దేశమల్ల ఆంజనేయులు గారికి,మంగలి బాలరాజ్ గారికి అందజేశారు...ఈ నెల 27 జరగబోయే రజతోత్సవ సభకి చేవెళ్ల మండల అన్ని గ్రామాల ల నుంచి భారీ ఎత్తున తరలి రావాలని అని పిలుపునిచ్చిన మండల కార్యవర్గం ఈ కార్యక్రమంలో వంగా శ్రీధర్ రెడ్డి,శివ రెడ్డి, గోనె కరుణాకర్ రెడ్డి,నరహరి రెడ్డి, బ్యాగరి నర్సింలు, ఊరడి రాం ప్రసాద్,అబ్దుల్ గని, ఎల్లన్న తోట చంద్రశేఖర్,బ్యాగరి సుదర్శన్,మాణిక్య రెడ్డి,మాధవ్ రెడ్డి, సయ్యద్ మజార్,చాకలి కృష్ణ,షేరి రాజు, తెలుగు వెంకటేష్,శ్రీనివాస్ ,బెన్నీ, రవి తదితరులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్యంపై దాడిని తిప్పికొట్టే సమయం వచ్చిందీ.....

### నేషనల్ హెరాల్డ్ కేసు రాజకీయ ప్రతీకారమే..!

### -కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్...




రామగుండం ( జనం రిపోర్టర్ ): రామగుండం:ఏప్రిల్17. నేషనల్ హెరాల్డ్ కేసు ఛార్జి షీటులో అక్రమంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల పేర్లను చేర్చడాన్ని నిరసిస్తూ, టీపీసీసీ ఆదేశాల మేరకు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచనల రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన కార్యక్రమం పెద్దఎత్తున జరిగింది.ఈ సందర్బంగా నాయకులు బొంతల రాజేష్, మాదరబోయిన రవికుమార్ లు మాట్లాడుతూ...ప్రస్తుతం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, దేశంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రతిపక్ష నాయకులపై కేంద్ర సంస్థల వాడకంతో రాజకీయ వేధింపులకు పాల్పడుతోంది. నేషనల్ హెరాల్డ్ కేసు ఇదే క్రమంలో ముందుకెళ్లుతోంది. ఇది చట్టపరమైన కేసు కాదు, రాహుల్ గాంధీ వంటి నాయకుడిపై వ్యతిరేకత కారణంగా మోదీ ప్రభుత్వం చేపట్టిన చిత్తశుద్ధిలేని చర్య అని, అసలు విషయం ఏమిటంటే, నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రజల చైతన్యానికి, స్వాతంత్ర్య పోరాటానికి ఉపయోగపడిన ఒక గొప్ప వేదిక. ఆ పత్రికను నిర్వహించిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజెఎల్ ) అనే సంస్థకు అప్పులు ఉండగా, వాటిని తీర్చేందుకు యువ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (వై ఐ) అనే సంస్థ ఏర్పాటైంది, ఇది పూర్తిగా చట్టబద్ధంగా జరిగింది కానీ కేంద్రం ఇప్పటికీ ఆధారాలు లేకుండానే దానిపై తప్పుడు ఆరోపణలు, బెదిరింపులు, మానసిక వత్తిడి తేవడానికి ఈడీని వాడుతోంది.ఈ చర్యల వెనుక అసలు ఉద్దేశం:ప్రతిపక్షాన్ని బలహీనపరచడం,ప్రజల్లో భయాందోళన




కలిగించడం,రాజకీయంగా రాహుల్ గాంధీ వంటి ధైర్యవంతులను మట్టికరిపించడం,కానీ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ న్యాయం, ప్రజాస్వామ్యం కోసం నిలిచిందని,ఈరోజు నిరసన ధర్నా ద్వారా మేము చెబుతున్న సందేశం:"ఇది కేవలం కాంగ్రెస్ పోరాటం కాదు, ఇది ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రతి పౌరుడి పోరాటం..! అని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో కొనసాగుతున్న పోషణ పక్వాడ



నార్పల/ జనం న్యూస్ : ప్రాజెక్టు నాయన పల్లి సెక్టార్ దుగుమరి గ్రామము అంగన్వాడీ కేంద్రం ఒకటి మరియు రెండు కేంద్రాల యందు పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమం అంగన్వాడీ కార్యకర్తలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా



లబ్ధిదారులైనటువంటి కొత్తగా నమోదు చేసుకున్న గర్భవతులకి శ్రీమంతాలు నిర్వహించడం, అదేవిధంగా ప్రతి గర్భిణీ స్త్రీ నాలుగు సార్లు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, గర్భవతిగా ఉన్న కాలంలో 10 నుండి 12 కేజీల వరకు బరువు పెరగాలని, క్రమం తప్పకుండా ఐరన్ మరియు క్యాల్షియం మాత్రలు ఆరు నెలల పాటు తీసుకోవాలని లబ్ధిదారులకి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీదేవి, ప్రేమలత, హెల్పర్లు లక్ష్మి అరుణ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించాలి



రేపల్లె ( జనం రిపోర్టర్ ): గర్భం ధరించిన నాటి నుండిమొదటి 1000 రోజుల ( గర్భస్థ దశ నుండి 2 సంవత్సరాల వరకు )సంరక్షణ పై శ్రద్ధ వహించుట గురుంచి గురువారం బేతపూడి సెక్టార్ పరిధిలోని, నల్లూరిపాలెం అంగన్వాడీ సెంటర్ నందు గల గర్భవతులు, బాలింతలు, 2 సంవత్సరముల లోపు పిల్లల తల్లులు మరియు కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమంను సిడిపిఓ ఏం సుచిత్ర నిర్వహించారు . దీనిలో భాగంగా వారికి తృణ ధాన్యాలతో రాగి పిండి బీట్రూట్ తో వడలు, రాగిలడ్డు తయారుచేసేవిధానం ను తల్లుల్లకు చూపించటం జరిగింది.ం- పిల్లల పెరుగుదలలో ఉపయోగపడే సానుకూల మరియు ప్రశాంతమైన వాతావరణం సృష్టించడం గురుంచి- శిశువు మానసిక మరియు భావోద్వేగ ప్రేరణ గురుంచి వివరించటం జరిగింది.పౌష్టికాహార ప్రదర్శనను నిర్వహించటం జరిగింది.ం- తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన వంటకాల గురుంచి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమం సూపర్వైజర్ వెంకటరత్నం అంగన్వాడీ కార్యకర్తలుసుజాత, ధనమణి, గర్భవతులు చిన్నారులు పాల్గొన్నారు

## నవోదయం 02 పై అవగాహన



రేపల్లె, ( జనం రిపోర్టర్ ): డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ వారి ఆదేశాల మేరకు నవోదయం 2.0 లో భాగంగా గురువారం స్టేట్ టాస్క్ ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ ఎం సుధాకర్ రెడ్డి నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమం ఎలా జరుగుతుంది అనే విషయం పై ఆరా తీశారు. సారా ప్రభావిత ప్రాంతాల గురించి మరియు పాత ముద్దాయిల బైండోవర్స్ గురించి ,నాటు సారా తయారీ నిర్మూలనకు తీసుకోవలసిన చర్యల గురించి పలు సూచనలు చేశారు.సారా ప్రభావిత ప్రాంతాలను సారా రహిత గ్రామాలుగా మార్చే ప్రక్రియను త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సిబ్బంది తో సారా నిర్మూలన కార్యక్రమం సఫలీకరణ చేసే బాధ్యత మీ మీద ఉంది అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ - ఇన్స్పెక్టర్ ఎ.విజయ లక్ష్మీ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆందోళన చేపట్టిన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సిబ్బంది..








పొన్నూరు ఏప్రిల్ 17. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండల పరిధిలోని మన్నవ ఆరోగ్య కేంద్రం, కాకుమాను మండలం పాండ్రపాడు ఆరోగ్య కేంద్ర ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సిబ్బంది గురువారం నిరసన చేపట్టారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద భైటాయించి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు.దీర్ఘకాలంగా ఉన్న ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం సిహెచ్ఓ లను వెంటనే క్రమబద్ధీకరించాలని, పెండింగ్ ఇన్సెంటివ్ వెంటనే విడుదల చేయాలని, ట్రాన్స్ఫర్ పాలసీ వెంటనే సిహెచ్ఓ లకు కల్పించాలని నినాదాలు చేశారు. ఎఫ్ ఆర్ ఎస్ నుండి సిహెచ్ఓ లకు మినహాయింపు కల్పించాలన్నారు.గిరిజన ప్రాంతాలలో చేస్తున్న సిహెచ్ఓ లకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం సవరణ చేయాలని నినాదాలు చేశారు. ఈపీఎఫ్ఓ పునరుద్ధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సుచరిత మాట్లాడుతూ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సిబ్బందికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈనెల 19వ తేదీన ఆయుష్మాన్ భారత్ సిబ్బంది జిల్లా డీఎంహెచ్వో లో కార్యాలయం వద్ద నిరసన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు . 21న పోస్టు కార్డు ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మంత్రులకు నిరసన తెలియజేస్తామని తెలిపారు. సమస్యలు పరిష్కరించేంత వరకు రాష్ట్రస్థాయి ఉద్యమం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సిబ్బంది దీక్షిత ,శ్రావణి ,పుష్ప, అనిత ,ప్రత్యూష, శ్రీలత, జ్యోతి పాల్గొన్నారు.

## ఖని లో భగ భగమంటున్న ఎండలో కాంగ్రెస్ నిరసన సెగలు.....



రామగుండం ( జనం రిపోర్టర్ ): రామగుండం:ఏప్రిల్ 17. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై ఈడీ దాడులు, చార్జిషీట్ నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతృత్వంలో బహిరంగంగా ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాసే విధంగా, ప్రతిపక్ష నేతలపై పొలిటికల్ వేదనలు నడిపిస్తూ, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తోంది.నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రజల చైతన్యానికి, స్వాతంత్ర్య పోరాటానికి ఉపయోగపడిన ఒక గొప్ప వేదిక. ఆ పత్రికను నిర్వహించిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ అనే సంస్థకు అప్పులు ఉండగా, వాటిని తీర్చేందుకు యువ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ( వై ఐ ) అనే సంస్థ ఏర్పాటైంది ఇది పూర్తిగా చట్టబద్ధంగా జరిగింది. కానీ కేంద్రం ఇప్పటికీ ఆధారాలు లేకుండానే దానిపై తప్పుడు ఆరోపణలు, బెదిరింపులు, మానసిక వత్తిడి తేవడానికి ఈడీని వాడుతోంది.ప్రతిపక్షాన్ని బలహీనపరచడం,ప్రజల్లో భయాందోళన కలిగించడం, కానీ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ న్యాయం, ప్రజాస్వామ్యం కోసం నిలిచిందని, కాంగ్రెస్ పార్టీని, గాంధీ కుటుంబాన్ని ఈ విధంగా లక్ష్యంగా చేసుకోవడం తగదని,ఇది ప్రజాస్వామ్యానికి మచ్చుతునక అని" అన్నారు.ధర్నాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతేగాక, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఈ రాజకీయ ప్రతీకారపు దాడుల్ని వ్యతిరేకిస్తూ పోరాడతామని వారు స్పష్టం చేశారు.

## వె ట్టి చాకిరి చేయించుకున్న వారిని కఠినంగా శిక్షించాలి




రేపల్లె,, ( జనం రిపోర్టర్ ): సంవత్సరాల తరబడి వెట్టి చాకిరి చేయించుకుంటూ అమ్మకాలు చేసిన వారిపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు కుటుంబాల వారికి విముక్తి కల్పించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి నాగాంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం భట్టిప్రోలుని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపల్లె రూరల్ మండలం బొబ్బర్లంక ఎస్టి కాలనీకి చెందిన నంబూరు పద్మ, ఆమె భర్త అగ్ని 15 సంవత్సరాల క్రితం ఎలిసెట్టి దెబ్బ గ్రామానికి వెళ్లిగా చెన్ను కోటేశ్వరరావు, చెన్ను వెంకటేశ్వరరావు, చెన్ను ఏగేసు, చెన్ను అశ్వేశ్వరరావులు లక్షల రూపాయలకు మనుషులను అమ్మకాలకు గురిచేస్తూ సుమారు 50 కుటుంబాల వారితో వెట్టి చాకిరీచేయించుకుంటూ లక్షలాది రూపాయలు సంపాదించుకుంటున్నారని నాగాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా కుటుంబాల వారిని ఎలిసేటి దెబ్బలు నిర్బంధించి బెట్టిచాకిరి చేయించుకోవడంతోపాటు ఎవరైనా తమ మాట వినకపోతే చావ బాదుతున్నారని నాగాంజనేయులు ఆరోపించారు. ఒకవైపు వెట్టి చాకిరి వ్యవస్థను నిర్మూలిస్తామంటూ అటు ప్రభుత్వం ఇటు అధికారులు చేస్తున్న ప్రచారం పత్రికలకే పరిమితం అవుతున్నాయా? అని ఆయన ప్రశ్నించారు. 1976లో వేట్టిచాకిరి వ్యవస్థ రద్దు చట్టం ఏర్పడినప్పటికీ ఆచరణలో ఆ చట్టం కఠినంగా అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయని నాగాంజనేయులు విమర్శించారు. ఎలిసెట్టిదిబ్బలో వేట్టిచాకిరి చేయుస్తున్న వ్యక్తులపై సమగ్ర విచారణ చేపట్టి వేట్టిచాకిరిలో మగ్గుతున్న కుటుంబాలకు విముక్తి కల్పించాలని లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో దశలవారి ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు నాగాంజనేయులు హెచ్చరించారు. ఈ సమావేశంలో రేపల్లె, వేమూరు నియోజకవర్గాల సిపిఐ కార్యదర్శులు గొట్టుముక్కల బాలాజీ, బండారు శ్రీనివాసరావు, ఎఐటియుసి నాయకులు జి. శ్రీనివాసరావు, వి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు...

## చలో వరంగల్గులాబీ జెండాను గుండెలకు హత్తుకుందాం.



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ): ఊరు వాడా కదులుదాం.వరంగల్లుకు పోదాం.ఏప్రిల్ 27 వేదిక ఎల్కతుర్తి,బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తిలో లక్షలాది మందితో నిర్వహించే రజతోత్సవ సభ చలో వరంగల్ పోస్టర్ ను హసన్ పర్తి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.రజతోత్సవ సభకు ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.మన ఇంటి పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడుకోవాలని, కేసీఆర్ నాయకత్వమే మనకు శ్రీరామరక్ష అని అన్నారు నాయకులుఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్, జి డబుల్ ఎంసీ 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్,1వ డివిజన్ అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్,జిల్లా నాయకులు పోలపల్లి రామ్ మూర్తి,హసన్ పర్తి మండల మాజీ ఎంపీపీ కొండపాక రఘు,సత్యపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు గిన్నారపు రవీందర్, 66వ డివిజన్ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్,చాతల్ల వేణుగోపాల్,బిఆర్ఎస్ వి జట్టి రాజేందర్,గొర్రె రమేష్, నేనునూరి నాగరాజు, ఆరేపల్లి శ్రావణ్,పుల్ల నరేష్,వేల్పుల సాయి కుమార్ యాదవ్ తదితరులున్నారు.

## చిలువూరు గ్రామంలో 2వ మద్యం షాప్ (వైన్ షాప్ ) కు అనుమతి ఇవ్వొద్దు




పెదకాకాని దుగ్గిరాల ( జనం రిపోర్టర్ ): పవిత్రమైన ...విద్యాలయం దేవాలయం మధ్యలో (వైన్ షాప్)2వ మద్యం షాపా? పేదల జీవితాలతో / మనుగడతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం ఓట్లేసి టీడీపీని గెలిపించిన పాపానికి పచ్చని గ్రామంలో ఏరులై పారుతున్న చీప్ లిక్కర్...నిత్యం మత్తులో ఊగుతున్న పేదలు...తత్కారణంగా వారి కుటుంబాల జీవించే హక్కుకు తీవ్ర విఘాతం నిత్యం రద్దీగా మహంకాళి అమ్మవారి దేవస్థానం .. మత్తులో మునుగుతున్న అమ్మవారి భక్తులు ...స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం ...వివాదాలు తాగిన మైకంలో అతి వేగంగా వాహనాలు నడుపుట వలన అపాయకరంగా మారిన ప్రధాన రహదారి తరచుగా సంభవిస్తున్న ప్రమాదాలు ...కొంత మంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు. అమ్మవారి భక్తులు వస్తుంటారు వారు తాగి వాహనాలు నడపకుండా పోలీసు డిపార్ట్మెంట్ నిర్దిష్ట చర్యలు తీసుకోవాలి ప్రధాన రహదారి వెంబడి పొలాల్లోకి కూలీ పనులకు వెళ్లే పేద కూలీలకు రహదారి భద్రత కల్పించాలి.రహదారిపై స్పీడ్ బ్రేకర్లు వేసి...ప్రమాదాలు నివారించాలి. చిలువూరు గ్రామంలో అదనంగా 2వ మద్యం దుకాణానికి ( వైన్ షాప్ ) అనుమతి ఇవ్వొద్దని సంబంధిత అధికారులకు ఎమ్మార్పీఎస్ ఆంధ్ర కేసరి స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ విజ్ఞప్తి చేసారు. ఈ రోజు గ్రామంలో మద్యం దుకాణం సమీపంలో స్థానిక మహిళలతో నిరసన కార్యక్రమంలో పాల్గొని నాగరాజు మాదిగ మాట్లాడుతూ ప్రస్తుత టీడీపీ ప్రభుత్వంలో పచ్చని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతున్న నియంత్రణ కరువయ్యిందని సంబంధిత అధికారులు చోద్యం చూస్తూ బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. చీలువూరు గ్రామంలో ఒక మద్యం షాప్ మనుగడలో ఉందని దానికి అదనంగా...పూర్వం మనుగడలో ఉన్న మద్యం షాప్ ప్రక్కనే నూతనంగా మరో మద్యం షాప్ ఓపెన్ చెయ్యడానికి సన్నాహాలు జరుగుతున్నాయని వెంటనే అధికారులు స్పందించి 2వ మద్యం షాప్ కు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. 8 వేల లోపు జనాభా ఉన్న చిలుపూరు గ్రామానికి అదనంగా 2వ మద్యం షాప్ కి అనుమతి ఎలా మంజూరు చేస్తారు అలా చెయ్యడం ఎంతవరకు సమంజసం అన్నారు. పచ్చని గ్రామంలో మద్యం పేదల జీవితాల్లో చిచ్చు పెడుతున్నదని ఎక్కడ చూచినా బెల్ట్ షాప్ లు దర్శనమిస్తున్నయని ఈ క్రమాన్ని.నియంత్రించే అధికారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. చిలువూరు గ్రామం లో హై స్కూల్ కి మరియు మహంకాళి అమ్మవారి దేవస్థానానికి సమీపంలో రహదారి ప్రక్కనే మద్యం దుకాణాలు ఉండటం వలన నిత్యం విద్యార్థులకు స్కూల్ / కాలేజీ బస్ లు వెళ్ళడానికి మరియు సదరు రహదారి వెంబడి నిత్యం కూలీ పనులకు వెళ్ళే పేదలకు ముఖ్యంగా మహిళలకు భద్రత కరువయ్యింది అని అధికారులు నిర్దిష్ట చర్యలు తీసుకుని రహదారి వెంబడి భద్రతా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహంకాళి అమ్మవారి దేవస్థానానికి వచ్చే భక్తులు మద్యం సేవించి అతి వేగంగా వాహనాలు నడపటం వలన రహదారి వెంబడి రాకపోకలు సాగించే పేద కూలీలకు భద్రత కరువయ్యిందని తాగుబోతు భక్తుల వల్ల స్థానికులతో గొడవలు పడటం మరియు తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి అని కొన్ని సందర్భాలలో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని కావున అమ్మవారి దేవస్థానానికి వచ్చే భక్తులు మద్యం సేవించి వాహనాలు నడపకుండా అధికారు నిర్దిష్ట నియంత్రణా చర్యలు తీసుకోవాలని వాహనాల వేగం నియంత్రించడానికి ప్రమాదాలు నివారించడానికి రహదారి వెంబడి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు దుగ్గిరాల మండలంలో 18 గ్రామాలు ఉన్నాయని అందు ప్రస్తుతం 5 గ్రామాల్లో మాత్రమే మద్యం దుకాణాలు ఉన్నాయని అలాంటప్పుడు కేవలం చిలువూరు గ్రామంలోనే అదనంగా 2వ మద్యం షాప్ కు ఎలా అనుమతి మంజూరు చేస్తారని ప్రశ్నించారు. మండలంలో అసలు మద్యం షాప్ లు లేని గ్రామాల్లో కావాలంటే మద్యం షాప్ లు ఓపెన్ చేసుకోవచ్చుని అలా కాకుండా పవిత్రమైన విద్యాలయం మరియు మహంకాళి దేవాలయం సమీపంలో ఉండగా అదనంగా 2వ మద్యం షాప్ కి అనుమతులు ఇవ్వడం అన్యాయం అని తక్షణమే సదరు అనుమతుల్ని అధికారులు విరమించుకోవాలని తద్వారా విద్యాలయం దేవాలయాల పవిత్రతను కాపాడాలని నాగరాజు మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళితులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

శుక్రవారం -18 -ఏప్రిల్-2025

## అట్టహాసంగా గాయత్రి డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల వీడ్కోలు మహోత్సవ సంబరాలు...






రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 17.గురువారం రెడ్డి ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పి.జి కళాశాల వీడ్కోలు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యతోనే కాకుండా జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు చేరుకొని, మన విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఉత్తేజపరిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వె ట్టి చాకిరి చేయించుకున్న వారిని కఠినంగా శిక్షించాలి




రేపల్లె,, ( జనం రిపోర్టర్ ) : సంవత్సరాల తరబడి వెట్టి చాకిరి చేయించుకుంటూ అమ్మకాలు చేసిన వారిపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు కుటుంబాల వారికి విముక్తి కల్పించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి నాగాంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం భట్టిప్రోలుని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపల్లె రూరల్ మండలం బొబ్బర్లంక ఎస్టి కాలనీకి చెందిన నంబూరు పద్మ, ఆమె భర్త అగ్ని 15 సంవత్సరాల క్రితం ఎలిసెట్టి దెబ్బ గ్రామానికి వెళ్లిగా చెన్ను కోటేశ్వరరావు, చెన్ను వెంకటేశ్వరరావు, చెన్ను ఏగేసు, చెన్ను అశ్వేశ్వరరావులు లక్షల రూపాయలకు మనుషులను అమ్మకాలకు గురిచేస్తూ సుమారు 50 కుటుంబాల వారితో వేట్టి చాకిరీచేయించుకుంటూ లక్షలాది రూపాయలు సంపాదించుకుంటున్నారని నాగాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా కుటుంబాల వారిని ఎలిసేటి దెబ్బలు నిర్బంధించి బెట్టిచాకిరి చేయించుకోవడంతోపాటు ఎవరైనా తమ మాట వినకపోతే చావ బాదుతున్నారని నాగాంజనేయులు ఆరోపించారు. ఒకవైపు వెట్టి చాకిరి వ్యవస్థను నిర్మూలిస్తామంటూ అటు ప్రభుత్వం ఇటు అధికారులు చేస్తున్న ప్రచారం పత్రికలకే పరిమితం అవుతున్నాయా? అని ఆయన ప్రశ్నించారు. 1976లో వేట్టిచాకిరి వ్యవస్థ రద్దు చట్టం ఏర్పడినప్పటికీ ఆచరణలో ఆ చట్టం కఠినంగా అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయని నాగాంజనేయులు విమర్శించారు. ఎలిసెట్టిదిబ్బలో వేట్టిచాకిరి చేయిస్తున్న వ్యక్తులపై సమగ్ర విచారణ చేపట్టి వేట్టిచాకిరిలో మగ్గుతున్న కుటుంబాలకు విముక్తి కల్పించాలని లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో దశలవారి ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు నాగాంజనేయులు హెచ్చరించారు. ఈ సమావేశంలో రేపల్లె, వేమూరు నియోజకవర్గాల సిపిఐ కార్యదర్శులు గొట్టుముక్కల బాలాజీ, బందారు శ్రీనివాసరావు, ఎఐటియుసి నాయకులు జి. శ్రీనివాసరావు, వి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు...

## స్వచ్ఛందర.ఎ స్వర్ణాంధ్ర

( జనం రిపోర్టర్ ) : స్థానిక శ్రీ ఏ. బి. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లెలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారంలి" ఎలక్ట్రానిక్ వ్యర్థాలు మరియు నిర్వహణ"లి అనే అంశం మీద విద్యార్థిని విద్యార్థులకు అవగాహనా సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. సి. రవి చంద్ర కుమర్ అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ గృహాలలో పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను సక్రమమైన మార్గంలో డికంపోజ్ చేయాలనీ కోరారు. ఈకార్యక్రమానికి ముఖ్య వ్యక్తగా విచ్చేసిన డాక్టర్ వి వి రవీంద్ర మాట్లాడుతూ, విద్యార్థులు వాడే సెల్ ఫోను మరియు టీ.వి, పనికి రాని వీటిని సక్రమమైన మార్గంలో తమ ఇంటి నుండి తొలగించుకోవాలని కోరారు.ఈ-వ్యర్థాల వల్ల పర్యావరణానికి నష్టం:లి విషపూరిత పదార్థాలు నేల మరియు నీటి ద్వారా పర్యావరణంలోకి ప్రవేశిస్తాయి, గాలి కాలుష్యం, జీవ వైవిధ్యం తగ్గిపోతుంది, వాతావరణ మార్పు.ఈ-వ్యర్థాల వల్ల ప్రజల ఆరోగ్యానికి నష్టం:విషపూరిత పదార్థాలు మానవుల శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి దారితీస్తాయి, ఊపిరితిత్తుల వ్యాధులు, కీళ్ల నొప్పులు, సంతాన సాఫల్యత సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ- ఆంధ్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. దాసు మాట్లాడుతూ రీసైక్లింగ్ ద్వారా వ్యర్థాల నుండి ఉపయోగకరమైన పదార్థాలను తిరిగి పొందవచ్చన్నారు. ఈ-వ్యర్థాలను పారవేసే ముందు, స్థానిక వ్యర్థాల నిర్వహణ సంస్థలతో సంప్రదించాలని కోరారు.స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సభ్యులు డాక్టర్ ఎమ్ బుజ్జి బాబు, కె. బాలగురవయ్యా, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 24న అమర్ చింత మునిసిపాలిటీ తైబజార్ వేలంపాట




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : 2025-2026 ఆర్థిక సంవత్సరం' 'తైబజార్" బహిరంగ వేలం పాట తైబజారు వేలంపాట ఈనెల 24న అమరచింత మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నిర్వహిస్తామని కమిషనర్ రవిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు 24/4/25 రోజు సాయంత్రం 5 గంటల వరకు కమిషనర్ మున్సిపల్ అమరచింత పేరున 1000/- బ్యాంకు డిడి తో దరఖాస్తు చేసుకోవలెను. 24/4/25 రోజున ఉదయం 11 గంటల వరకు ధారావత్ సొమ్ము క్రింద 100000/-రూ,, కమిషనర్ పురపాలక సంఘం పేరున బ్యాంకు డీడీ ని చెల్లించి బహిరంగ సమయంలో దాఖలు చేయాలని తెలిపారు. బహిరంగ వేలం పాట 25/4/25 రోజున మధ్యాహ్నం 12-00 గంటల వరకు నిర్వహిస్తామని కమిషనర్ రవిబాబు తెలిపారు.మరింత సమాచారం కొరకు పురపాలక సంఘం కార్యాలయం సందర్శించాలని ఆయన కోరారు.

## శివ కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత చల్లని త్రాగునీరు



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలో గల పాత బస్టాండ్ నందు శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత చల్లని త్రాగునీరు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మెల్లంపుటి సూర్యనారాయణ ప్రారంభించారు. మండుటెండలను దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ కేంద్రం ఉపకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, టీచర్ బాబా ఫక్రుద్దీన్, టీచర్ నాగరాజు, సెల్ పాయింట్ నజీరు, బాబా, ఇరగదిండ్ల రంగా, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందర స్వర్ణాంధ్ర




రేపల్లె ( జనం రిపోర్టర్ ) : స్థానిక శ్రీ ఏ. బి. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లెలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారంలి" ఎలక్ట్రానిక్ వ్యర్థాలు మరియు నిర్వహణ"లి అనే అంశం మీద విద్యార్థిని విద్యార్థులకు అవగాహనా సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. సి. రవి చంద్ర కుమర్ అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ గృహాలలో పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను సక్రమమైన మార్గంలో డికంపోజ్ చేయాలనీ కోరారు. ఈకార్యక్రమానికి ముఖ్య వ్యక్తగా విచ్చేసిన డాక్టర్ వి వి రవీంద్ర మాట్లాడుతూ, విద్యార్థులు వాడే సెల్ ఫోను మరియు టీ.వి, పనికి రాని వీటిని సక్రమమైన మార్గంలో తమ ఇంటి నుండి



తొలగించుకోవాలని కోరారు.ఈ-వ్యర్థాల వల్ల పర్యావరణానికి నష్టం:లి విషపూరిత పదార్థాలు నేల మరియు నీటి ద్వారా పర్యావరణంలోకి ప్రవేశిస్తాయి, గాలి కాలుష్యం, జీవ వైవిధ్యం తగ్గిపోతుంది, వాతావరణ మార్పు.ఈ-వ్యర్థాల వల్ల ప్రజల ఆరోగ్యానికి నష్టం:విషపూరిత పదార్థాలు మానవుల శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి దారితీస్తాయి, ఊపిరితిత్తుల వ్యాధులు, కీళ్ల నొప్పులు, సంతాన సాఫల్యత సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ- ఆంధ్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. దాసు మాట్లాడుతూ రీసైక్లింగ్ ద్వారా వ్యర్థాల నుండి ఉపయోగకరమైన పదార్థాలను తిరిగి పొందవచ్చన్నారు. ఈ-వ్యర్థాలను పారవేసే ముందు, స్థానిక వ్యర్థాల నిర్వహణ సంస్థలతో సంప్రదించాలని కోరారు.స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సభ్యులు డాక్టర్ ఎమ్ బుజ్జి బాబు, కె. బాలగురవయ్యా, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత వాడల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

### మునిసిపల్ కార్యాలయం ముందు సిపిఎం నాయకులు ఆందోళన



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : దళితవాడల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు సిపిఎం నాయకులు గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు.అమరచింతలోని 4, 5,వార్డుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు కు మెమోరాండం అందజేశారు. అనంతరం మండల నాయకులు ఎస్. అజయ్ ఎస్ ఈ శ్యామ్ సుందర్ లు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో దళితులకు ప్రాధాన్యత గా ఎక్కువఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.4వ వార్డు లో మహిళలకు సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని పాత ఇనుప కరెంటు స్తంభాలను తొలగించాలని. అంబేద్కర్ భవనంను అధికారికంగా ప్రారంభించి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసి. దారి బాటకు స్థలం చూపించాలని డిమాండ్ చేశారు. 5వ వార్డులో అసంపూర్తిగా ఉన్న అంబేద్కర్ భవనాన్ని పూర్తిచేయాలని. ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి పాత కరెంటు వైర్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. పార్కులో చెట్లు నాటి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. కామ్రేడ్ చింతలయ్య స్తూపం నుండి ఎస్సీ కాలనీ స్కూల్ వరకు సిసి రహదారి నిర్మాణం చేపట్టాలని. 1982.నాటి ఇందిరమ్మ ఇల్లు మాడుగేజ్ లో ఉన్నాయని చెప్పి నోటీసులు ఇవ్వడం సరైంది కాదని అట్టి మాడ్ గేజ్ రుణాలు మొత్తం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు. ఎస్ డి షేము రవికుమార్ ఏ నెపోల్ జాన్ రమేష్ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారి సేవలు చిరస్మరణీయం.

### మానవసేవయే మాధవసేవ అనే స్ఫూర్తితో ముందుకు వెళుతున్న తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారికి అభినందనలు. ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఏప్రిల్ 17 ( జనం రిపోర్టర్ ) : గురువారం నాడు నందిగామ పట్టణం గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారు 5 మార్చి 2025 నుండి 17 ఏప్రిల్ 2025 40 రోజులపాటు రోగులకు మరియు స్థానిక ప్రజానీకం కొరకు ఏర్పాటు చేసిన అల్పాహార విందు శిబిరాన్ని సందర్శించి రోగులకు మరియు స్థానిక ప్రజానీకానికి అల్పాహార విందు వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పెద్దవాళ్లు ఏనాడో చెప్పారు.దైవం మానవ రూపం అంటే ఇదేనేమో అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారు ఇటువంటి మానవతా సేవా కార్యక్రమాలు నందిగామలో ఎన్నో చేపట్టారు. 40 రోజుల నుంచి నందిగామ గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు రోగులకు మరియు స్థానిక ప్రజానీకానికి అల్పాహార వితరణ చేసిన వీరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. పేద బడుగు బలహీన వర్గాలకు వారికి ట్రస్ట్ ద్వారా చేతనైన మేరకు నాణ్యమైన ఉచిత సేవలు అందిస్తూ వస్తున్నారని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అందరూ ముందుకు వెళితే సామాన్య బడుగు బలహీన వర్గ పేద ప్రజలకు ఆదరణ పెరుగుతుందని తెలియజేస్తూ ఆ భగవంతుడి ఆశీస్సులతో మునుముందు రోజులలో తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని చేపడతారని ఆశిస్తూ తంగిరాల సౌమ్య వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది,రోగులు మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఫలాలు ఏది పొందాలన్నా రేషన్ కార్డుకు ఈ కేవైసీ తప్పనిసరి

### రేషన్ కార్డు ఈ కేవైసీ ప్రక్రియకు ఈ నెల 30వ తేదీ ఆఖరి రోజు.

### ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఏప్రిల్ 17 : ( జనం రిపోర్టర్ ) : నందిగామ పట్టణం కాకాని నగర్ నందు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం నాడు వారి కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ రేషన్ కార్డుకు ఈ కేవైసీ తప్పనిసరి చేయించాలని మీ మీ గ్రామ సచివాలయం లో త్వరతిగతిన రేషన్ కార్డు ఈ కేవైసీ నమోదు చేయించుకోగలరని. ఒకవేళ మీ కుటుంబ సభ్యులు ఇక్కడ అందుబాటులో లేకపోయినా సచివాలయ అధికారులులతో మాట్లాడి మొబైల్ లో ఓటిపి చెప్పి ఈ కేవైసీ రిజిస్టర్ చేయించుకునే విధంగా ప్రయత్నం చేయాలని తెలియజేశారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాగా పరిపాలన కొనసాగుతోందని ప్రభుత్వ ఫలాలను ప్రజలకు అందించే విధంగా పరిపాలన సాగుతుందని ప్రభుత్వ ఫలాలు పొందాలంటే రేషన్ కార్డుకు ఈ కేవైసీ తప్పనిసరిగా ఉండాలని ఈ ప్రక్రియ పూర్తి చేయని వారు ఎవరైనా ఉంటే తక్షణమే రేషన్ కార్డుకు ఈ కేవైసీ చేయించుకోవాలని తంగిరాల సౌమ్య తెలియజేశారు.

## 66వ డివిజన్‌లో నీటి సమస్యలపై హసన్ పర్తి రహదారిపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 66వ డివిజన్‌లో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలపై రాస్తారోకో చేపట్టారు.మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు నాయకత్వంలో నిర్వహించిన ఈ రాస్తా రోకోకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందిఈ సందర్భంగా గుమ్మడి రాజుల రాములు మాట్లాడుతూ 66వ డివిజన్‌లో నీటి సమస్య తీవ్రంగా ఉంది. స్థానికులు కార్పొరేటర్‌ను కలిసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటి సరఫరా కొరకు తగిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.అంతేకాకుండా, ఆ ప్రాంతంలో వీధి కుక్కల సమస్య ఎక్కువగా ఉందని, డ్రైనేజీ వ్యవస్థ బాగా లేక పోవడం వల్ల దోమల భాద పెరిగిందని తెలిపారు.కార్పొరేటర్ వెంటనే స్పందించి దోమల మందు పిచికారీ చేయించి, మురికి కాలువలను శుభ్రం చేయాలని కోరారు. అంతేకాకుండా సిపిఎం పార్టీ నేతలు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, మంద సుచందర్, వేలు సుమన్, వేలు రజిత, నాంపల్లి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని నెహ్రూ కు ఘనంగా నివాళులర్పించిన శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్.



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,ఏప్రిల్ 17 : ( జనం రిపోర్టర్ ) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి స్వర్గీయ దివంగత దేవినేని రాజశేఖర్ (నెహ్రు) 8వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ విజయవాడలోని నెహ్రు విగ్రహానికి, ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ మరియు పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవినేని నెహ్రూ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించాలి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : కృష్ణవేణి యాజమాన్యం చెరుకు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న డిమాండ్ చేశారు. గురువారం కొత్తకోట మండలం రామకృష్ణాపురం సమీపంలో ఉన్న కృష్ణవేణి యాజమాన్యం కేఎస్ఎల్ఈడి రవికుమార్ కు ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ కృష్ణవేణి యాజమాన్యం చెరుకు రైతులకు డబ్బులు విత్తన బిల్లులు వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. 14వ సీజన్ పూర్తి 15 సీజన్ లోకి అడుగుపెడుతున్న సందర్భంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలన్నీటిని పరిష్కరించే విధంగా చూడాలని కేఎస్ఎల్ఈడిని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వాసారెడ్డి సహాయ కార్యదర్శి శివుడు చంద్రసేనారెడ్డి రాజశేఖర్ రెడ్డి తోపాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టాన్ని గురించి తెలుసుకునేందుకు రైతులకు అవగాహన సదస్సు




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండల పరిధి లోని ఎర్రగట్టుగుట్ట బాలాజీ గార్డెన్స్ నందు హసన్ పర్తి మండల రైతులకు భూభారతి చట్టం పై రైతుల కోసం నిర్వహించే అవగాహన సదస్సు కార్యక్రమంలో హనుమకొండ జిల్లా శ్రీమతి పి ప్రావీణ్య ఐఏఎస్ తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజుఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతిని తీసుకువచ్చారని అన్నారు.రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వంతీసుకువచ్చిందన్నారు.పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు.భూమిని రైతులు, ప్రజలు ప్రాణప్రదంగా చూసుకుంటారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు.రైతుల కంట కన్నీరు పెడితే రాజ్యానికి అరిష్టమంటారని అన్నారు. రైతులు,ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈచట్టంతీసుకువచ్చిందన్నారుమీకుఇచ్చినమాటనునిలబెట్టుకుంటానని చెప్పారు.భూ పంచాయతీలు చేయవద్దని హెచ్చరించినట్లు పేర్కొన్నారు భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని,పలు సెక్షన్లు తెలుసునని అన్నారు. న్యాయంగా ఉన్న మీ సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు.ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. కార్పొరేషన్ పరిధిలో విలీన గ్రామాలలో చాలా విలువైన భూములు ఉండడంతో భూసమస్యలు వస్తున్నాయని, వాటిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. గవర్నమెంట్ భూములను కాపాడుతామని, చెరువులను ఆక్రమించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి



చర్యలు చేపడతారని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి ఆర్డీవో రమేష్ రాథోడ్,ఎమ్మార్వో చల్ల ప్రసాద్, ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి ఏవో అనురాధ, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి, పెగడపల్లి , వంగపహాడ్ సొసైటీల చైర్మన్లు జిల్లా ఉదయ రెడ్డి, చల్లా గోపాల్ రెడ్డి, మెరుగు రాజేష్ గౌడ్, ఆత్మకూర్ మార్కెట్ డైరెక్టర్లు రాజీవ్ గాంధీ, రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్రెడ్డి మహిళా అధ్యక్షురాలు జోరిక పూల మండల గ్రామస్థాయి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## అఖిలభారత కిసాన్ 30వ మహాసభలు ముగింపు



సింగనమల ( జనం రిపోర్టర్ ) : సందర్భంగా తమిళనాడులోని నాగపట్నం %వూచీ% మహాల్ నందు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా గారిని, సిపిఐ రాజ్యసభ సభ్యులుకామ్రేడ్ సంతోష్ కుమార్ గారిని, ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ రాజన్ క్షీరసాగర్ గారిని ఉమ్మడి అనంతపురం జిల్లా బృందం నాయకులు రాష్ట్ర రైతుసంఘమువర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య గారు, రైతు సంఘం అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్, జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్ ,నరసింహులు తదితరులు వారితో కలవడము జరిగినది.

# స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు సరికొత్త ఊపు రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్‌తో మారనున్న పారిశ్రామిక రంగ రూపురేఖలు

**విజయవాడలో స్పోక్ ప్రాంతీయ కేంద్రం అభివృద్ధికి ముమ్మర కసరత్తు : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**



జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,ఏప్రిల్ 17 : స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)తో సరికొత్త ఊపు రానుందని.. ఈ హబ్‌తో పారిశ్రామిక రంగం రూపురేఖలు సమూలంగా మారనున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లో టాటా ఇన్నొవేషన్ హబ్ - స్పోక్‌పై సమావేశం నిర్వహించగా రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ (ఐటీఈ అండ్ సీ) ప్రత్యేక అధికారి దీప్తి రావులతో పాటు సమన్వయ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్టార్టప్, ఆవిష్కరణల వ్యవస్థలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అత్యుత్తమ విధానాలను అమలుచేయడంతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం అమరావతిలో రతన్ టాట్ ఇన్నొవేషన్ హబ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఈ హబ్‌కు అనుసంధానంగా



విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపూర్‌లో ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మద్దతు, ప్రైవేటు నిర్వహణలో ఉండే ప్రధాన హబ్‌తో పాటు ప్రాంతీయ కేంద్రాలకు ప్రత్యేక బోర్డులు ఉంటాయని, ప్రాంతీయ కేంద్రానికి ఒక ప్రమోటర్ ప్రెసిడెంట్‌గా, ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది సహ ప్రమోటర్లు, ఇద్దరు స్వతంత్ర్య నిపుణులతో పాటు ప్రభుత్వం, విద్యారంగం, పారిశ్రామిక అసోసియేషన్ల నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఇందుకు ఏపీ ఇన్నొవేషన్ సొసైటీ దరఖాస్తులు ఆహ్వానిస్తుందన్నారు. పెట్టుబడులు, ఫైనాన్సింగ్, ఇంక్యుబేషన్, భాగస్వాముల నిర్వహణ, అకౌంటింగ్, మార్కెటింగ్, కమ్యూనికేషన్ వంటి విధులను బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ నిర్వహిస్తుందని వివరించారు. విజయవాడ ప్రాంతీయ స్పోక్ కేంద్రం కార్యకలాపాల నిర్వహణకు శాశ్వత ప్రాంగణం అందుబాటులోకి వచ్చేంతవరకు తాత్కాలిక భవనంతో పాటు మౌలిక వసతులు కల్పించడం, కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యేలా చూడటంపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో జిల్లాస్థాయి ఇన్నొవేషన్ టాస్క్ ఫోర్స్ పనిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్య సాధనకు, స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతను సాకారం చేయడంలో విద్యా సంస్థలు, పారిశ్రామిక సంఘాలు తదితరాలు భాగస్వాములవుతాయని సమావేశానికి హాజరైన ప్రతినిధులు స్పష్టం చేశారు.సమావేశంలో విట్-ఏపీ ప్రతినిధి డా. అమీత్ చరణ్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రతినిధి ఉదయన్ బక్షి, మోహన్ స్పింటెక్స్ ప్రతినిధి వి.రమేష్, ఏపీఐఐసీ జెడ్ఎం కె.బాబ్జి, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.(డీఐపీఆర్‌వో, ఐ అండ్ పీఆర్, ఎన్‌టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## దళితులకు పెద్దపీటఎస్సీ వర్గీకరణకు సహకరించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ దళిత నాయకులు




ప్రత్తిపాడు, ఏప్రిల్ 17, ( జనం రిపోర్టర్ ) : దళితుల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని ఎస్సీ వర్గీకరణ బిల్లు మంత్రి మండలి ఆమోదంతో మరోసారి రుజువైందని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొండాడ నారాయుడు,కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బచ్చల నాగశివ,రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు,ఎస్సీ నాయకలు పలివెల సతీష్,రాజాల చిట్టిబాబు అన్నారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దళిత నాయకులతో సమావేశమై కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేసారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే సత్యప్రభ రాజా కి రుణపడి ఉంటామని అన్నారు.సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్ ను రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు దళిత నాయకులతో కలిసి వారు హర్షం వ్యక్తం చేశారు.షెడ్యూల్డ్ కులాల్లోని 59 ఉపకులాల మధ్య సామాజిక అంతరాలు,వెనుకబాటుతనం ఆధారంగా వర్గీకరణ చేపట్టారని,ఇందుకు సంబంధించి గతంలో నియమించిన జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదిక,సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుని, జాతీయ ఎస్సీ కమిషన్ సూచనల మేరకు ముసాయిదా ఆర్డినెన్స్ ను సిద్ధం చేసారని తెలిపారు.ఈ వర్గీకరణ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించారని, గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం,గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం,గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు వారు తెలిపారు.విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.ఎస్సీ ఉపకులాల ఏకీకృత,సమానమైన పురోగతి కోసం ఈ నిర్ణయం తీసికోవడం ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించగలమని భావిస్తున్నట్లు వారు సంతోషం వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ దళితులకు పెద్దపీట వేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెడ్డా రాజేంద్రప్రసాద్, చింతపల్లి నూకారావు,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి 23వ.డివిజన్ లో కరువైన మంచి నీరు.... సముద్రం పక్కకు పెట్టుకొని చేప ఈతకు ఏడ్చినట్లు ఉంది...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 17. ఎన్టిపిసి 23వ. డివిజన్ శుభాష్ నగర్, ఆటో నగర్, కేసర్ నగర్ లో గత 5 రోజులనుండి ఎన్టిపిసి పైపు లైన్ ద్వారా వచ్చే మంచినీరు రావడం లేదని,కాలనీ వాసులు ఐఎన్టియుసి జాతీయ నాయకులు బాబర్ సలీం పాషా ని కలవగా, వెంటనే స్పందించి ఎన్టిపిసి ఈ డి. చందన్ కుమార్ సమంతా కి విషయం తెలుపుగా, వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జరిచేయగా, ఎన్టిపిసి విజయ్ కుమార్ సిద్దర్ ఏజిఎం ఎచ్ ఆర్, ఎల్ ఆర్ ఎస్ రెడ్డి డిజిఎం సివిల్ ని కాకతీయ నగర్ నుండి ఆటోనగర్ వరకు పూర్తిగా పరిశీలించి, రెండు మూడు రోజులలో శాశ్వతముగా ఉండే విధముగా పైపు లైన్ వేస్తాము అని తెలిపారు.వారి వెంట బాబర్ సలీం పాషా. దాసరి ఆనంద్. జహీరోద్దీన్. గౌస్ పాషా శంకర మ్మ. శేఖర్ లు, స్థానికులు ఉన్నారు.




## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

**భూభారతి చట్టం రూపకల్పన...- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష...**




రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం: పెద్దపల్లి// అంతర్గాం మండలంలో ని బ్రహ్మణపల్లి రైతు వేదిక వద్ద నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష, అదనపు కలెక్టర్ బి వేణుతో కలిసి పాల్గొన్నారు. భూభారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు ,ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బి. గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటతడి పెట్టిన ఎమ్మెల్యే నాగరాజు

నా భర్త ప్రాణాలు కాపాడిన మీకు ఎల్లప్పుడూ

రుణపడి ఉంటానని కృతజ్ఞత తెలియజేసిన రేణుకుంట్ల రమ



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి స్థానిక మహిళ రేణుకుంట్ల రమ అయ్యా మీరు ముఖ్యమంత్రి సహాయ నిధి ఇచ్చిన 5 లక్షల రూపాయల వల్ల నా భర్త రమేష్ బ్రతికాడు అయ్యా అని కంటతడి పెట్టుకుంటూ చెప్పడంతో ఆ మాట విన్న ఎమ్మెల్యే నాగరాజు కూడా కన్నీరు మున్నీరు అయ్యారునా భర్త కుఎల్ఓసి 5లక్షల తో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారుఅనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూఅనారోగ్యాలకు గురైన వారు ప్రైవేటు హాస్పటల్లకు వెళ్లకుండా నా దగ్గరికి వస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిమ్స్ ఆస్పత్రికి ఎల్ఓసి మంజూరు చేయిస్తాననీ పేదల అందరూ డబ్బులు వృధా చేసుకోకుండా ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీకి గురికాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసినీ సద్వినియోగం పరుచుకోవాలన్నారు

## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ



రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : రేపల్లె ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయని గురువారం అసిస్టెంట్ కామ్మీ షనర్ ఎస్ టి అమరావతి,శ్రీ సుధాకర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖి చేసా ఈరు ,ఈ తనిఖి లో బాగంగా 4 వ విడత ఛలాన వివరాలను మరియు కార్యాలయ పరిధిలోని రికార్డు లను విధిగా నిర్వహించాలన్నారు. స్టేషన్ పరిధిలోని సి సి ఆర్ కేసులను, ఎన్డిపిఎల్, ఎన్ డి పి ఎస్ మరియు డిపిఎల్ కేసులను మరియు పెండింగ్ ఇన్వెస్టిగేషన్ కేసులను పరిశిలించారు.దానితో పాటు రికార్డ్ అన్నిటిని పరిశిలించి పలు సూచనలు చేసారు. గత నెల మద్యం అమ్మకాలు మరియు మద్యం నిల్వలపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి గారు నిర్వహిస్తున్న నవోదయం 2.0 గురించి ,బైండ్ ఓవర్ ల గురించి పలు సూచనలు చేసారు.అలాగే రేపల్లె ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయ%శీ%లో జరిగిన లైసెన్సిల సమావేశం లో అయన మాట్లాడుతూ లైసెన్సిదారులందరు తప్పనిసరిగా ఏ 4 మరియు 2బి బార్ షాపు నియమాలు పాటించాలని అదే విదంగా ఏ 4 షాపు బయట కానీ ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో వాటర్ పాకెట్స్ కానీ,గ్లాసులు కానీ కనిపించాదనికి విలు లేదని,సమయపాలన పాటించాలని ,ఇవ్వన్ని చేయని పక్షములో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా ప్రతి రోజు క్యూఆర్ కోడ్ లను వచ్చిన కస్టమర్ ల చేత స్కాన్ చేయించాలని అలాగే ఎమ్మార్పీ రేట్స్ పై నిర్వహించాలి అందరు క్రమబద్దత పాటించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఎస్ హెచ్ ఓ అయినటువంటి శ్రీ రెడ్రౌతు దివాకర్ , రాజశ్రీ,లైసెన్సిలు మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈరోజు చేవెళ్ల మండల కేంద్రంలో కే.జి.ఆర్ ఫంక్షన్ హాల్లో ఇందిరమ్మ కమిటీ నియోజకవర్గస్థాయి



రంగారెడ్డి జిల్లా జనం న్యూస్ ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఇందిరమ్మ ఇండ్లు కమిటీ సన్నాహక సమావేశంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య గారితో కలిసి పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి గారు .ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద బేస్మెంట్ వరకు ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మొదటి విడతలో లక్ష రూపాయలు చెల్లించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు ప్రారంభించారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు పేద ప్రజలకు ఇల్లు లేని వారికి గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు....



## గ్రామం జయగిరిలో మణికంఠ గ్రామైక్య ఐకెపి సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలో మణికంఠ గ్రామైక్య ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు.వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని తెలిపారుప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ఏడాదిన్నర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ మహిళలకు పెద్ద పీట వేస్తూ ముందుకు వెళ్తున్న గొప్ప ప్రజా ప్రభుత్వం అన్నారురైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు పండించిన ప్రతీ గింజనూ కొంటామని తెలిపారు.సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కాల్ చేసి నా దృష్టికి తీసుకురావాలన్నారుఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి,పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పల్లె దయాకర్, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బండ రత్నకర్, గ్రామ జయగిరి పార్టీ అధ్యక్షుడు రామంచ ప్రభాకర్, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## నేడు ఈ బిచెక్ స్వర్ణ ఆంధ్ర బిస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..





పొన్నూరు ఏప్రిల్ 17.జనం రిపోర్టర్: రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరి18 నుండి ప్రతి నెల స్వర్ణ ఆంధ్రబి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో శనివారం పొన్నూరు పురపాలక సంఘ కార్యాలయంలో ఈబి చెక్ (ఎలక్ట్రానిక్ పరికరములు) వర్ధాలు సేకరించుటకు ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు సిబ్బంది తో కమిషనర్ రమేష్ బాబు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొన్నూరు పురపాలక సంఘ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు,ప్రవేటు సంస్థలలోని ఎలక్ట్రానిక్ వ్యర్థలను మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు అందించాలని లేదా పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేస్ట్ కౌంటర్లో ఉదయం9గం నుండి సాయంత్రం 5 గంటల లో పు అందజేయాలని సూచించారు. స్వర్ణ ఆంధ్రబి స్వచ్ఛ ఆంధ్ర ప్రత్యేక శనివారాన్ని పురపాలక సంఘ ప్రజలు వినియోగించుకొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శంకర్ తో పాటు డి ఈ వెంకయ్య, ఆరో వెంకటేశ్వర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై అధికారులకు అవగాహన సదస్సు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని వనపర్తి జిల్లా డిపిఓ మండల ప్రత్యేక అధికారి సురేష్ కుమార్ అన్నారు. ఇందిరమ్మ ఇంట్లో జాబితా ఎంపికపై ఆయన గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చెన్నమ్మ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ అత్యంత పేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారునికి దశలవారీగా బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు. పాత గోడలు పాత ఇల్లు రిపేరు వంటివి జాబితాలో ఎంపిక చేయొద్దని సూచించారు. అంటూ గోడలు ఉన్న ఈ స్కీము వర్తించదని డిపిఓ అన్నారు. ఈ విషయంలో ఎలాంటి ఒత్తిడికి అధికారులు తలగరాదని డిపిఓ సూచించారు. అధికారులు జాబితాలు రూపొందించిన జిల్లా స్థాయిలో మరోసారి ఈ జాబితాను ఉన్న పరిశీలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైద్యం ఖర్చులకు రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం వెంకటరమణ





సింగనమల మండలం గురుగుంట్ల గ్రామం ( జనం రిపోర్టర్ ) : గ్రామానికి చెందిన శివలక్ష్మి నాలుగు సంవత్సరాలు చిన్నారికి వేడివంట నూనె మీద పడి గాయాలు అయిన విషయం తెలుసుకున్న నాగులగుడ్డం వెంకటరమణ వైద్యం ఖర్చులు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలానే మందులకు వైద్యం ఖర్చులకు అవసరమైతే ఇంకా కొద్ది వరకు సహాయం చేస్తానని ఆ కుటుంబానికి భరోసానిచారు అలాగే అదే గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుకి గాయాలు కావడంతో చికిత్స కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు నాగులగుడం వెంకటరమణ వారి ఇంటి దగ్గరికి వెళ్లి వైద్యం ఖర్చులకోసం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం కృష్ణారెడ్డిని పరామర్శించి వారితో మాట్లాడుతూ వైద్యం ఖర్చులు వచ్చేవారం కూడా మరికొంత ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో శివ రామకృష్ణ పవన్ సతీష్ మునీంద్ర నాగరాజు వన్నూరప్ప మళ్లీ నాగముని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ



ఏలేశ్వరం ( జనం రిపోర్టర్ ) : ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఏలేశ్వరంలో గురువారం వారపు సంత నిమిత్తం వేసవి తాపానికి దాహస్తులకు దాహం తీర్చుటకై వడ్డీ క్రిస్టియన్ బాబు, ఆర్థిక సహకారంతో మజ్జిగ వితరణ. ఏర్పాటు చేయడం జరిగినదిఈ కార్యక్రమాని సంఘ అధ్యక్షులు, డాక్టర్, ఎస్, విజయబాబు, ప్రారంభించగా, కార్యదర్శి గోళ్ళ నాగేశ్వరరావు, తిరగటి సత్యనారాయణ, పబ్లిక్ స్కూల్ మాస్టర్ సత్యనారాయణ , వరుపుల చిట్టిబాబు సిరుపరపు బాబురావు, రౌతు సహదేవుడు, చలంచర్ల నాగేశ్వరరావు ఊర నాని , సందువోలు రాజా, తదితరులు. మజ్జిగ వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తీర్చలేని సర్వసభ్య సమావేశాలు ఎందుకు???

**సమయపాలన పాటించని ప్రభుత్వాధికారులు**

**గాలికి వదిలేసిన ప్రజా సమస్యలు**



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ నాగేశ్వరరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించగా, ఇంచార్జ్ ఎంపీడీవో భాస్కర్ తన ప్రసంగంతో సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల గురించి ఆయా శాఖల ప్రభుత్వ అధికారులను ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజా ప్రతినిధుల నుంచి ఎదురైన ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వకుండా అధికారులు ఆకాశం వైపు చూడటం గమనార్హం. సమయపాలన పాటించని అధికారులుమండల సర్వసభ్య సమావేశం ఉదయం 10 గంటలకు జరగాల్సి ఉండగా అధికారులు నిద్రమత్తుని వీడి 11.50 నిమిషాలకు సమావేశానికి ఒక్కొక్క అధికారి హాజరవటం గమనార్హం. ప్రత్యేకించి అపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి సంబంధించిన అధికారి రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశానికి హాజరవ్వటం గమనార్హం. ఒకానొక దశలో గ్రామ సర్పంచ్ తమ గ్రామ సమస్యను ప్రస్తావించే సమయంలో సంబంధిత అధికారి రాకపోవడం వలన సమావేశం నుంచి తాను బహిష్కరించడం విశేషం. సమయపాలన పాటించలేని అధికారులు సర్వసభ్య సమావేశాలని ఎందుకు నిర్వహిస్తున్నట్లని కొందరి ప్రజా ప్రతినిధుల వాదనగాలికొదిలేసిన ప్రజా సమస్యలు వాస్తవానికి సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన ప్రజా సమస్యలను ఆయా శాఖల అధికారులు చొరవ చూపి సమస్యల పరిష్కారం చేపట్టాలి. అందుకు భిన్నంగా ఈ సర్వసభ్య సమావేశాలు కొనసాగుతున్నాయని గ్రామ సర్పంచులు మరియు ప్రజాప్రతినిధుల వాదన. కేవలం సర్వసభ్య సమావేశాలు టీలు, బిస్కెట్లు, భోజనాలు తదితర వాటి కోసమే కొనసాగుతున్నాయని, ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఏనాడు కొనసాగలేదని పలువురి అభిప్రాయం. గతంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించిన ప్రజా అభివృద్ధి పనులను, ప్రజా సమస్యలను తర్వాత రోజులలో నిర్వహించబోయే సర్వసభ్య సమావేశం నాటికి ప్రజా సమస్యలు ఎన్ని పరిష్కారం అయ్యాయో తెలుసుకోవడానికి ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశమని, కానీ అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని, ప్రజా సమస్యలు గాలికి వదిలేసినట్లు అధికారుల పనితీరు ఉందనే భావన ప్రతి ఒక్కరిలో ఉందని ప్రజా ప్రతినిధులు వ్యక్తపరచారు. పనికి పోయినవారికి తక్కువ వేతనం, పనికి పోని వారికి ఎక్కువ వేతనం ఎలాలి?మండల సర్వసభ్య సమావేశంలో మండలంలో ఉపాధి హామీ పనిలో చాలా అక్రమాలు జరుగుతున్నవని, ముఖ్యంగా వాస్తవంగా పనికి పోయిన కూలీలకు తక్కువ వేతనాలను, ఏ రోజు పనికిపోయినటువంటి ఇళ్ల దగ్గరే ఉన్నవారికి కూలీల వేతనాలు ఎక్కువగా వేస్తున్నారని సంబంధిత అధికారి ఏపీఓని ఓ ప్రజా ప్రతినిధి ప్రశ్నించారు. దీనికి బదులుగా ఏపీవో నుంచి ఎటువంటి సమాధానము రాకపోగా నిశ్శబ్దంగా ఉండటం గమనార్హం. ఎంపీడీవో తగు విచారణ చేసి పరిశీలిస్తామని తెలపడంతో ప్రజాప్రతినిధి శాంతం వహించారు. ప్రోటోకాల్ మాకు వర్తించదాలి!! బుధవారం రోజు నియోజకవర్గ ఎమ్మెల్యే పర్యటన జరగటం అందరికీ తెలిసిందే. కానీ ఎమ్మెల్యే పర్యటన కార్యక్రమానికి ఎక్కడ ప్రోటోకాల్ పాటించలేదని, దీనికి కారణం అధికారుల నిర్లక్ష్యమేనని జడ్పిటిసి వైస్ చైర్మన్ అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ఎంపీడీవో భాస్కర్, ఎంపీపీ నాగేశ్వరరావు, జడ్పీటీసీ వాయిస్ ఛైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు, గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టిపిసి నర్రాశాలపల్లి అభివృద్ధి సమస్యలపై కలెక్టర్ ను కలిసిన 5వ. డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి రవి...



రామగుండం ( జనం రిపోర్టర్ ): ఎన్టిపిసి నర్రాశాలపల్లి అభివృద్ధి సమస్యలపై కలెక్టర్ ను కలిసిన 5వ. డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి రవి. ఎన్టీపీసీ నిర్వాసిత గ్రామమం కొంత కాలం నుండి మెయిన్ హైవే రోడ్డు ఎస్ బి ఐ బ్యాంకు నుండి నర్రాశాలపల్లి వరకు రోడ్లు గుంతలు ఏర్పడి నిత్యం ప్రజలు ప్రమాదలకు గురి అవుశున్నారు. అలాగే కొత్తగా ఇండ్లు నిర్మించుకొని ఉంటున్న ఇండ్లకు ఇంటి నెంబర్ లు లేక ప్రజలు ఇబ్బందులు పడుశున్నారు. ఇట్టి విషయల పై రోడ్డు కొత్తగా నిర్మించుకునే ఇళ్లకు ఇంటి నంబర్లు కేటాయించలని, నిత్యం ప్రమాదాలకు గురి అవుషున్న రోడ్ల్ వేయించాలని కలెక్టర్ కి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో 5వ డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి రవి, సిరబోయిన శంకర్, చిలుముల గట్టయ్య, బాగ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆరెమండలో పోషన్ పక్వాడా కార్యక్రమం..



పొన్నూరు ఏప్రిల్ 17.జనం రిపోర్టర్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉచితంగా చిన్నారులకు, గర్భిణీలకు ,బాలింతలకు అందిస్తున్న అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని ఆరెమండ గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంకేఎల్ సుజాత పేర్కొన్నారు.పొన్నూరు మండలంలోని ఆరెమండ గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం పొన్నూరు ఐసిడిఎస్ మామిళ్ళపల్లి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడా ,అంగన్వాడి వక్షోత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చిన్నారులు, గర్భిణీలు ,బాలింతలు ఆకుకూరలు ,పాలు, గుడ్లు తోపాటు చిరుధాన్యాలు తీసుకోవడం వలన రక్తహీనత తగ్గి ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్య ప్రతినిధి శ్రీలత సూచించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు తోపాటు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సదుపాయాన్ని కూడా వినియోగించుకోవాలని సూచించారు.గ్రామంలో నీఅంగన్వాడి కేంద్రాలలో ఉచితంగా ఇచ్చే గుడ్లు, పాలు ,ఆకుకూరలను తీసుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని అవగాహన కల్పించారు. గర్భిణీలు బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు గంటలోపు తాగించాలని దీంతో బిడ్డ లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించి పక్షోత్సవాల , పోషన్ పక్వాడా కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సీమంతాలు, అన్నప్రాసన నిర్వహించారు.కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎన్.సౌమ్య, జి .పద్మజ, డి పద్మజ తో పాటు గ్రామ మహిళా పోలీస్ షేక్ సుల్తానా ,బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ను అవమానించిన దుండగులను కఠినంగా శిక్షించాలి.. భీమ్ ఆర్మీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు క్రిష్ణ భీమ్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ భారత రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానిస్తూ పోస్ట్ పెట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమో దు చేసి, కఠినంగా శిక్షించాలని భీమ్ ఆర్మీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు క్రిష్ణ భీమ్ అన్నారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు సోషల్ మీడియాలో ఇన్స్టాగ్రామ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చత్రపతి శివాజీ కాళ్లు మొక్కుతున్నట్టుగా పోస్టులు పెట్టినారన్నారు. అంబేద్కర్ కుల వివక్షకు వ్యతిరేకంగా అంటరానితనానికి వ్యతిరేకంగా ఈ దేశానికి రాజ్యాంగం అందించిన మహా గొప్ప మేధావి మహనీయుడన్నారు. ఆయనను ఇలా కించపరుస్తూ పోస్టులు పెట్టడం అంబేద్కర్ అభిమానులను దళితులను అవమానపరిచినట్టేనన్నారు. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రంచిన గొప్ప మేధావిని అవమానించడం, చట్టరీత్య నేరమని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ పోస్టులు పెడుతున్న వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్కు పంపాలన్నారు. గొల్లగూడెం అరుణ్ యాదవ్, ఉత్తరపల్లికి చెందిన లల్లూ యాదవ్ తమ ఇంస్టాగ్రామ్లో పెట్టిన పోస్టును ఖండిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భీమ్ ఆర్మీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు క్రిష్ణ భీమ్ డిమాండ్ చేశారు.

## నారాయణ కళాశాల విద్యార్థులకు కలెక్టర్ అరుణ్ బాబు అభినందనలు..



పొన్నూరు ఏప్రిల్ 17. జనం రిపోర్టర్:ఇటీవల విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో పిడుగురాళ్ల నారాయణ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మూడవ అత్యధిక మార్కులు,జిల్లా స్థాయిలో ప్రథమ అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయం అని పల్నాడు జిల్లా కలెక్టర్ పి .అరుణ్ బాబు అన్నారు.రాబోయే రోజుల్లో విద్యార్థులు చదువులో మరింతగా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన షేక్. అబ్దుల్ ఖవియు 470 కు 466 మార్కులు సాధించగా ,లక్ష్మీ రాగ 470 కు 464 సాధించిన విద్యార్థులను కలెక్టర్ శాలువా బొకే తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు నారాయణ కళాశాల డీన్ శుభాని, ఏ జీ ఎం రామకృష్ణ ,ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి, ఏ ఓ లక్ష్మయ్య , అధ్యాపకులు పాల్గొన్నారు.

## 9552300009 వాట్సాప్ నెంబరు ద్వారా అన్ని ప్రభుత్వ సేవలు పొందవచ్చువాట్సాప్ గవర్నెన్స్ ఆవశ్యతను తెలుపుతూ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎంపీ, కలెక్టర్




విశాఖపట్టణం, ఏప్రిల్ 17 : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చిన 9552300009 వాట్సాప్ నంబర్ ద్వారా అన్ని రకాల ప్రభుత్వ సేవలు సులభంగా పొందవచ్చని విశాఖ ఎంపీ శ్రీభరత్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ఆవశ్యకతను అందరూ తెలుసుకోవాలని, సులభతర రీతిలో సేవలు పొందాలని సూచించారు. హాయ్ అని మెసేజ్ చేయటం ద్వారా ప్రజలు తమకు కావాల్సిన సేవను ఎంపిక చేసుకోవచ్చున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో అందుబాటులోకి తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ కు సంబంధించిన కరపత్రాన్ని గురువారం కలెక్టరేట్లో ఎమ్మెల్యే పల్లా, ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించిన వారు ఈ మేరకు సూచనలు చేశారు.......జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, విశాఖపట్టణం.

## శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం



17 ఏప్రిల్ 2025 ( జనం రిపోర్టర్ ): శ్రీ స్వామివారి నిత్యాన్న ప్రసాదమునకు విజయనగరం కు చెందినకు చెందిన శివప్రసాద్ దంపతులు రూ బీ1.00.116,/- రూపాయలు నగదు రూపంలో స్వామివారి నిత్య అన్న ప్రసాదం సహాయ కార్య నిర్వహణ అధికారి పిల్లా శ్రీనివాసరావుకు నగదు రూపంలో చెల్లించి రసీదు పొందినారు వీరికి స్వామివారి నిత్య అన్నదానం బాండును అందించారు. ఇందు పై వచ్చే వడ్డీతో ఒక రోజు తన పేరున స్వామివారి నిత్యఅన్న ప్రసాదం భక్తులకు అందించవలసిందిగా కోరారు దాతకు స్వామి వారి దర్శనము అనంతరము ఆలయ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు

## :విశాఖ జిల్లా పెందుర్తి.... దంత సంరక్షణతోనే మంచి ఆరోగ్యం

( జనం రిపోర్టర్ ): పెందుర్తి దంత సంరక్షణతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరూ నిత్యం రెండు పూటలా దంతాలను పరిశుభ్రం చేసుకోవాలని పెందుర్తి సి.హెచ్.సి.ఆసుపత్రి దంత వైద్యులు డాక్టర్ అవంతి సూచించారుయ. నోటి ఆరోగ్యం (ఓరల్ హెల్త్ డే) మాసోత్సవాలు సందర్భంగా ఆసుపత్రిలో రోగులు. వారి సహాయకులు దంత సంరక్షణ పై అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఇందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. నోరు పరిశుభ్రంగా ఉన్నప్పుడే శరీరంలో అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు దంత సంరక్షణ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ హెచ్ ఆర్.కే. దొర, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ బాబాసాహెబ్, డాక్టర్ దివ్య, డాక్టర్ స్నేహ, డాక్టర్ సుశ్రుత, స్టాఫ్ నర్స్ లిల్లీ గ్రేసీ, మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం వెనుకబడేయబడ్డ పరిగి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి వికారాబాద్ జిల్లా టి.జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్..!!



హైదరాబాద్ ( జనం రిపోర్టర్ ): నుండి మన్నెగూడ వరకు గల జాతీయ రహదారి పనులను గౌరవ ఎన్జీటీ(25/03/2025 నాడు కేసును మూసివేసి వెలువరించిన తీర్పులోని సూచనల మేరకు పనులను ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని కోరుతున్నాం విద్యాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి. అదేవిధంగా జనాభా ప్రాతిపదికన నియోజకవర్గంలో డిగ్రీ మరియు గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలను మంజూరు చేయాలి పరిగికి తెలంగాణ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడంతో పాటు గతంలో మంజూరై అద్దె భవనాలలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలుర, బాలికల గురుకుల పాఠశాల మరియు మైనారిటీ గురుకుల పాఠశాలల భవనాల నిర్మాణానికి నిధులను కేటాయించాలిసాంకేతిక విద్యాభివృద్ధిలో భాగంగా పరిగిలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలను మంజూరు చేయాలి పరిగి పట్టణంలో 2015లో మంజూరు చేసిన రైతుబజార్ ను మరియు 2022లో మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్వెజ్ మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ లో భాగంగా లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పనులను, ఏదుల-డిండి ప్రాజెక్టు, నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు పనులతో పాటుగా త్వరితగతిన ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలిపరిగి నియోజకవర్గాన్ని నూతన రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడంతో పాటుగా, నూతన మండలాలుగా దిర్సంపల్లి, కంకల్, మరికల్, వెన్నచెడ్ లను మరియు అవసరమగుచోట నూతన గ్రామపంచాయతీలను స్థానిక సంస్థల ఎన్నికల లోపు ఏర్పాటు చేయాలి పరిగి నియోజకవర్గంలోని దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నటువంటి వేణుగోపాలస్వామి మరియు సంజీవ స్వామి ఆలయాల అభివృద్ధితోపాటు ఆలయాలకు ఉన్న భూములను సర్వే చేసి భూముల చుట్టూ కంచవేసి, బోర్డులు ఏర్పాటు చేసి భూములను పరిరక్షించాలని కోరుతున్నాము, అదేవిధంగా లొంక ఆంజనేయస్వామి, దామగుండం, పాంబండ దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతున్నాంలికామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలులో భాగంగా జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా,ఉద్యోగ, చట్టసభల్లో రిజర్వేషన్స్ మరియు ముదిరాజ్ కులాన్ని గ్రూపు బీసీ-డీ నుంచి బీసీ-ఏకు మార్చే విధంగా చర్యలు చేపట్టి పరిగి నియోజకవర్గంలో 60 శాతం పైగా జనాభా ఉన్న బీసీలకు న్యాయం చేయాలని కోరుతున్నాం2015 లో శంకుస్థాపన చేసిన రాఘవపూర్ నంచర్ల రహదారి సంపూర్ణంగా పూర్తవడానికి సుమారుగా 8 సంవత్సరాలు పట్టింది, కావున ప్రస్తుత ప్రభుత్వంలో మంజూరైన షాద్నగర్-పరిగి, పరిగి-వికారాబాద్, గడిసింగాపూర్- రంగారెడ్డిపల్లి, రహదారులను త్వరితగతిన సంవత్సరం లోపు పూర్తి చేయాలని కోరుతున్నాం ధరణి వల్ల భూములను కోల్పోయి నష్టపోయిన రైతులకు భూభారతి ద్వారా న్యాయం చేయాలని కోరుతున్నాం తమిళనాడులోని తిరునల్ వెల్లి రాడార్ స్టేషన్ ఏర్పాటు చేసిన తర్వాత అక్కడి ప్రజలలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తలేదన్న సమాచారం ఏదైనా ప్రభుత్వం దగ్గర ఉంటేప్రజల ముందుంచి పరిగిలో దామగుండంలో 3000 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న లో ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ వల్ల పరిగి ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవు అన్న భరోసాను ప్రభుత్వం ప్రజల్లో కలిగించాలని కోరుతున్నాం. చెరువుల అభివృద్ధి, పరిరక్షణలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని చెరువుల ఎఫ్.టి.ఎల్ పరిధి నిర్ధారించి హద్దులను ఏర్పాటు చేసి ప్రజలలో చెరువుల పరిరక్షణపై అవగాహన కల్పించి చెరులను ధ్వంసం చేసిన, కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం2018లో శంకుస్థాపన చేయబడి అసంపూర్ణంగా ఉన్న లక్నాపూర్ ప్రాజెక్టు సుందరీకరణ, పూడిక తీత పనులను పూర్తిచేయాలని కోరుచున్నారు.

## స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో



నిజాంపట్నం ( జనం రిపోర్టర్ ): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈరోజు బాల్యవివాహాల నిరోధక కమిటీ, గ్రామస్థాయిలో బాల్యవివాహాల నిరోధక కమిటీ సమావేశము జరిగినది ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయకూడదని అదే విధంగా గ్రామస్థాయి బాల్య వివాహాల కమిటీ పటిష్టంగా పనిచేసే గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, బాలికల అక్రమ రవాణా బాల కార్మికులు ,స్కూలు మానివేసిన పిల్లలు గ్రామాలలో లేకుండా గ్రామాలన్నీ కూడా చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ లాగా ఉండాలని తెలియజేసిరి. అదేవిధంగా ఐదు సంవత్సరములు నిండిన పిల్లలందరినీ అంగనవాడి కార్యకర్తలు ఎలిమెంటరీ స్కూల్లో చేర్చాలని తెలియజేసిరి.ఈ సమావేశంలో పల్లపట్ల సి.డి.పి.ఓ .శ్రీమతి. ఎం. అనసూయ ,ఎం.పీ.డీ.వో .శ్రీమతి. ఎం. నాగలక్ష్మి, ఎం.ఈ.ఓ మండలంలోని పంచాయితీ సెక్రటరీలు ,వీ.ఆర్వోలు మహిళా పోలీసులు, హెల్త్ డిపార్ట్మెంట్ వారు మొదలైన వారు పాల్గొన్నారు .

## ఇంటర్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల..





పొన్నూరు ( జనం రిపోర్టర్ ): గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు గ్రామంలోని సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఉత్తీర్ణత సాధించినందుకు గురువారం కళాశాలలో అభినందన సభ జరిగింది. ఈ అభినందన సభకు ముఖ్య అతిథిగా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులను ప్రశంసించారు. ప్రభుత్వ విద్యలో సంస్కరణలు, మధ్యాహ్న భోజన పథకం వల్ల పేద విద్యార్థులకు మేలు జరిగిందని అన్నారు. విద్యార్థులు కృషితో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలి బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



మదనాపురం వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం మదనాపూర్ మండలం గోపన్ పేట గ్రామంలో



నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో మాట్లాడి, ధాన్యాన్ని పరిశీలించారు.అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ యాజమాన్యం ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా రైతులను నమ్మించి నకిలీ సీడ్స్ వ్యాపారం చేస్తుందన్నారు.అలంపూర్ నియోజకవర్గం, మారు మునగాల గ్రామానికి చెందిన లక్ష్మీకాంత రెడ్డి అనే ఏజెంట్ ఎకరానికి 40 బస్తాల దిగుబడి వస్తుందని నమ్మబలికి రైతులకు నకిలీ సీడ్స్ ఇచ్చారని, తీరా పంట చూస్తే ఎకరానికి 10 నుంచి 20 బస్తాలకు మించడం లేదన్నారు..ఆరుగాలం కష్టపడి తిండితినక, నిద్రలేక వ్యవసాయం చేస్తున్న రైతులకు నకిలీ విత్తనాలు పంపిణీ చేసి రైతులను తీవ్ర అప్పులపాలు చేసిన నూజివీడు కంపెనీపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు గారికి, ఎస్పీ గారికి విజ్ఞప్తి చేశారు.మాకు విత్తనాలు విక్రయించిన ఏజెంట్ ఫోన్ ఎత్తడం లేదని, ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, తమకు ఎలాగైనా న్యాయం జరిగేలా చూడాలని స్థానిక రైతులు రాచాలతో మొరపెట్టుకున్నారు.వెంటనే ఏజెంటుకు ఫోన్ చేస్తే ఎత్తకపోవడంతో హెడ్ ఆఫీస్ కు ఫోన్ చేయగా అతడు నిర్లక్ష్య సమాధానం ఇవ్వడంతో అతడిపై రాచాల ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సాగుకు సరిపడా విత్తనాలు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, రైతులు కొండన్న, ఆంజనేయులు, వెంకటేష్, విష్ణు గౌడ్, మహమూద, వెంకటన్న, దాసరి కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ..!! చేవెళ్ల ఎమ్మెల్యే కాలేయాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): చేవెళ్ల పట్టణంలోని కేజిఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన చేవెళ్ల నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సన్నాహక సమావేశం లో పాల్గొన్న చేవెళ్ల స్థానిక శాసనసభ్యులుకాలే యాదయ్యఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పేదల కల అయిన సొంతింటి ఆశయాన్ని సాకారం చేసేందుకు తెలంగాణ



ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన పేద ప్రజలకు పారదర్శకంగా పంపిణీ చెయ్యాలని తెలియజేసారు. ఈప్రజాప్రభుత్వంలో ఆరు గ్యారంటీలలో భాగంగా అన్ని పథకాలను ముందుకు తీసుకు వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి వార్షిక ఫీజు చెల్లించిన విద్యా ఫౌండేషన్



చొప్పదండ, జనం రిపోర్టర్:తండ్రిని కోల్పోయి,తల్లికి దూరమైపట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో చదువుకుంటున్న మారం పెల్లి విశ్వక్ సేన (ఎల్కేజీ) అనే విద్యార్థికి విద్యా ఫౌండేషన్ వారు పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో వార్షిక ఫీజు చెల్లించారు.ఈ సందర్భంలో చైర్మన్ మాట్లాడుతూ....మా పాఠశాలలోని విద్యార్థికి ఇలాంటి సహాయం అందించి, మేమే చదివిస్తామని భరోసా కల్పిస్తున్నందుకు, విద్యా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చైర్మన్ అన్నారు.

## తెలుగు యువత నాయకుడు రాఘవ మృతి..



పొన్నూరు ఏప్రిల్ 17. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 17వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఈపూరి రాఘవేంద్ర (రాఘవ) గురువారం అకాల మరణం పొందారు.రాఘవ మృతి పట్టణ తెలుగుదేశం పార్టీకి తీరనిలోటనీ కూటమి శ్రేణులు పేర్కొన్నారు. రాఘవ ఆత్మకు శాంతి కలగాలని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు.

## స్మశాన వాటికకు రహదారి విస్తరణ



పెద్దిరాజురాజవొమ్మంగి, ఏప్రిల్ 17 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని క్రైస్తవ సమాజానికి చెందిన స్మశానవాటికకు వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల నిర్వహించబడుతున్న నేషనల్ హైవే విస్తరణ పనుల కారణంగా పూర్తిగా



దెబ్బతినడంతో సమాధులకు వెళ్లే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు,ఈ సమస్యను ముందుగా గుర్తించిన బుంగ రాజ్ కుమార్,విషయాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ,గ్రామ సర్పంచ్ జి రమణి ,మండల టీడీపీ సీనియర్ నాయకులు దంతులూరి శివ రామచంద్ర రాజుకి తెలియజేయడంతో,వెంటనే స్పందించిన గొల్లపూడి పెద్దిరాజు , తక్షణమే జేసిబితో,సమాధులకు వెళ్లే మార్గాన్ని ఏర్పాటుచేశారు,ఈ సందర్భంగా బుంగ రాజ్ కుమార్ మాట్లాడుతూ నా తండ్రి బుంగ రాజారావు మాస్టారు, సోదరుడు బుంగ రాజబాబు జ్ఞాపకార్థంగా ఈ ప్రాంగణ అభివృద్ధికి నేను నా వంతు ఆర్థిక సహాయం అందించినందుకు ఆనందంగా ఉందని తెలిపారు,ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ విషయాన్ని ఎమ్మెల్యే శిరీష భాస్కర్ లకు తెలియజేసి,నిధులు మంజూరైన వెంటనే ప్రహరీ గోడ నిర్మాణం, పాడుబడిన కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ,తాగునీటి సదుపాయం వంటి పనులు చేపడతామని తెలిపారు.

## విద్యార్థినీలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన సదస్సు



రాజవొమ్మంగి,జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం ట్రైనీ ఎస్ఐ బషీరా అధ్యక్షతన విద్యార్థీనీలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించారు పరిచయం లేని వ్యక్తులతో మాట్లాడేటప్పుడు విద్యార్థులు జాగ్రత్తలు వహించాలని సూచించారు శక్తి యాప్ వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు ఈకార్యక్రమంలో ఆమె వెంట పాఠశాల ఉపాధ్యాయులు పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : పరిగి ( జనం రిపోర్టర్ ) : పూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతిని చేపట్టడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం చెందిందని గ్రహించిన ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూభారతి-2025 చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని మంత్రి తెలిపారు. రైతులు తమ సొంత అవసరాలు ఆడపిల్లల పెళ్లిళ్ల ఖర్చుల నిమిత్తం వారసత్వంగా వచ్చిన భూములను అమ్ముకోవడానికి గత ధరణి-2020 తో ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని ఇలాంటి లోటుపాట్లను గుర్తించిన ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించిందని మంత్రి తెలిపారు. ధరణి చట్టం కారణంగా నెలల తరబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగేదని ఆయన అన్నారు. గతంలో




18 లక్షల ఎకరాల భూమిని, ప్రభుత్వ స్థలాలతో పాటు వారికి నచ్చే విధంగా మార్చేసి పార్ట్-బి పేరుతో ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని ఆయన తెలిపారు. ధరణి ఇబ్బందులను గుర్తించి తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్న మాటకు కట్టుబడి రైతులకు , అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రోజుకు రెండు మండలాల చొప్పున అధికారులు పర్యటించి భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని మంత్రి అధికారులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు శిథిలావస్థలో ఉన్న పరిగి తాసిల్దార్ నూతన కార్యాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు, నిర్మాణ పనులు చేపట్టాల్సిందిగా మంత్రి తెలిపారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... రాజ్యాంగం ద్వారా ఈ దేశానికి దిశానిర్దేశం చేసిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పుట్టిన రోజు నాడే భూ భారతి అమలులోకి రావడం నిజంగా గొప్ప విషయం. తల్లితో బిడ్డది బంధం అయితే భూమితో రైతుది అనుబంధం అన్నారు. గత ప్రభుత్వ పెద్దలు భూమితో రైతు అనుబంధాన్ని దూరం చేయడానికి ధరణి అనే మాయను తీసుకువచ్చారని, వేలాది ఎకరాల దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల భూములను లాక్కున్నారని అన్నారు. గ్రామాలలో కుటుంబాల మధ్య, అన్నాతమ్ముళ్ళ మధ్య చిచ్చు పెట్టించి వారి మధ్య విభేదాలను సృష్టించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తానని హామి ఇచ్చారని ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఇప్పుడు రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని తెలిపారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు, భూమితో రైతుకు ఉన్న అనుబంధం అర్థమవుతుందని ఆయన అన్నారు. భూ భారతి అమలుతో రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయన్నారు. ధరణితో రైతుల గుండెల్లో రైళ్ళు పరిగెడితే భూ భారతితో రైతులు గుండెల మీద చేయి వేసుకుని హాయిగా నిద్రపోవచ్చని ఆయన అన్నారు. హైదరాబాద్ దగ్గర ఉండడంతో మన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతానికి వెళ్ళినా భూముల రేట్లు కోట్లలో ఉన్నాయి. అమాయకులైన రైతులు మోసపోకుండా భూ భారతి అండగా ఉంటుంది. భూ భారతితో మీ భూములకు 100 శాతం భద్రత ఉంటుంది. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని, మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవాల్సిన అవసరం లేదు. భూ భారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయి. సామాన్యులకు కూడా అర్థమయ్యే విదంగా సరళంగా డిజైన్ చేశారని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు మీకు అందుబాటులో ఉంటూ సహాయం చేస్తారని, మీకు ఇంకా అనుమానాలు ఉంటే రెవెన్యూ అధికారులను కలిసి నివృత్తి చేసుకోవాలని స్పీకర్ రైతులకు సూచించారు. రైతుల సంక్షేమంతో పాటుగా దేశ రక్షణ విషయంలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చొరవ చూపారు. ఇదే పూడూరు మండలం రామగుండం అటవీ ప్రాంతంలో లో నావీ రాడర్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వ పాలకులు కేంద్రం నుండి నష్టపరిహారం డబ్బులు తీసుకుని తరువాత మాట మార్చితే ముఖ్యమంత్రి ముందుకొచ్చి దేశ రక్షణ మన ప్రాధాన్యత అని భూమిని ఇచ్చి రాడర్ స్టేషన్ కు శంఖుస్థాపన చేయించారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని దేశ చరిత్రలో మొదటి సారిగా 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు. ఈ సందర్భంగా శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి, శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి, బయ్యాని మనోహర్ రెడ్డి లు మాట్లాడుతూ... ప్రజల సమస్యలను తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందిస్తూనే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతుందని అన్నారు. భూ భారతి ద్వారా కొత్త ఆర్ ఓ ఆర్ చట్టాన్ని తీసుకొని వచ్చి భూ సమస్యలు సులభతర పరిష్కారానికి నాంది వేయడం శుభ పరిణామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు. అవగాహన

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్లు భరత్ గౌడ్, లక్ష్మీనారాయణ లతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి ఆర్జీ-1 ఏరియా ఆద్వర్యంలో మాత రిసెర్చి ఇనిస్టూట్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 17. సింగరేణి సేవా సమితి ఆర్జీ-1 ఏరియా ఆద్వర్యంలో మాత రిసెర్చి ఇనిస్టూట్ డా: శ్రీ. విశ్వనాథ మహర్శి, అయుర్వేద స్పెషలిస్టు ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు ఆయుర్వేద మెడికల్ క్యాంపును .2025 శనివారం రోజున ఉదయం 10.00 గం.ల నుండి సా:6.00 గం.ల వరకు నిర్వహిస్తున్నారు. ఇట్టి మెడికల్ క్యాంపులో వివిధ రకములైన ఆనారోగ్య సమస్యలు, చర్మ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, బిపి, షుగర్, థైరాయిడ్, మల బద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలా వ్యాధులు ఇంగ్లీష్ మందులచే తక్కువ కాని మొండి వ్యాధులకు కోసం ఈవైద్య శిబిరము నిర్వహించుచున్నారు.వివరములకు:- డా: శ్రీ. విశ్వనాథ మహర్శి, అయుర్వేద స్పెషలిస్టు సెల్ నెం.98495 74706 సంప్రదించగలరు. ఇట్టి అవకాశమును పారిశ్రామిక ప్రాంత ప్రజలు సింగరేణి ఉద్యోగస్తులు మరియు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగించుకొనగలరని తెలియజేయజేయనైనది.

## ఏ.పీ. మెప్మా ఎం.డి. గారిని కలిసిన దివ్యాంగులు..



ఏప్రిల్ ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర మెప్మా మేనేజింగ్ డైరెక్టర్ గారిని కలిసిన ఒంగోలు పట్టణ దివ్యాంగుల సమాఖ్య నూతన కార్యవర్గం మెప్మా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తేజ్ భరత్ ఐఏఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ దివ్యాంగుల సమాఖ్య నూతన కార్యవర్గం ఈ సందర్భంగా పట్టణ దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షులు పసుమర్తి రాజేష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మరుగున పడి ఉన్న దివ్యాంగుల సమాఖ్య గురించి %వీ.ణ% గారి దృష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే కొన్ని రోజులలోనే కార్యవర్గాన్ని ఏర్పాటు చేసేలా మౌఖిక ఆదేశాలు జారీ చేసి దివ్యాంగుల సమాఖ్య ఏర్పాటు అయ్యేలా చొరవ చూపించిన మెప్మా మేనేజింగ్ డైరెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే జాతీయ విభిన్న ప్రతిభావంతుల హక్కుల సాధన ట్రస్ట్ ద్వారా దివ్యాంగుల చట్టం 2016 పుస్తకమును మరియు పోస్టర్ను మేనేజింగ్ డైరెక్టర్ గారు ఆవిష్కరించి వీటి ప్రతులను ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశంతో ట్రస్ట్ అధ్యక్షురాలు మక్కెన సులోచన రాణి కృషి అభినందనీయం అని అన్నారు కార్యక్రమంలో పట్టణ దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షులు పసుమర్తి రాజేష్ మదర్ తెరిసా దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షులు అమీర్ హంజా జాతీయ విభిన్న ప్రతిభావంతుల హక్కుల సాధన ట్రస్ట్ చైర్మన్ మక్కెన సులోచన రాణి దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ శివ కృష్ణ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## బాప్తిస్మ కార్యక్రమంలో విషాదం.. నదిలో మునిగి మృతి చెందిన ఇద్దరు యువకులు విషాద ఘటనతో బీతిల్లిన బంధువులు గ్రామస్తులు



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : ఉదయం నుండి సరదాగా కుటుంబ సభ్యులతో బంధువులతో ఆనందంగా గడిపిన ఇద్దరు యువకులు అకాల మరణం చెందటంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు బీతిల్లిపోయారు. అల్లారుముద్దుగా పెంచుకొని చేతికొచ్చిన కొడుకులు కళ్ళముందు ఆర్తనాదాలు చేస్తూ కృష్ణా నదిలో మునిగిపోతుంటే కాపాడలేకపోయామని వారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే కళ్ళు చెమ్మగిల్లుతున్నాయి. చనిపోయిన వారికి ఆయుషునిచ్చి, వృద్ధాప్యానికి దగ్గరగా ఉన్న తమను తీసుకున్న బాగుండేది దేవుడా అంటూ విలపిస్తుంటే ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణం దద్దరిల్లింది. సేకరించిన వివరాల మేరకు భట్టిప్రోలు మండలం వేమవరం గ్రామానికి చెందిన సుమారు 30 మంది స్థానిక సంఘ పాస్టర్ జక్కుల వరప్రసాద్ సహాయంతో బాప్తీస్మం తీసుకునేందుకు రేపల్లె మండలం పెనుమూడి గ్రామంలో ఉన్న కృష్ణానది వద్దకు చేరుకున్నారు. బాప్తిస్మ కార్యక్రమం జరుగుతుండగా ఆ వేడుకను చూసేందుకు వచ్చిన ఐదుగురు యువకులు వీరికి సమీపాన కొద్ది దూరంలో నదిలోనికి దిగారు. కృష్ణానది లోతు అంచనా



వేయలేకపోవట వలన ఐదుగురు యువకులు లోతైన ప్రాంతంలో దిగి అర్ధనాదాలు చేసుకుంటూ మునిగిపోతున్నారు. యువకులు మునిగిపోవడం గమనించిన స్థానిక మత్స్యకారులు వెంటనే రంగంలోనికి దిగి పెనుమాల సుదీప్ బాబు, హర్షవర్ధన్, రాజాలను కాపాడి ఒడ్డుకు చేర్చారు. అయితే అప్పటికే ఆలస్యం కావడంతో పెనుమాల దేవదాసు (19) సంవత్సరాలు తలకాయిల. గౌతం (18) సంవత్సరాలు ఊపిరి ఆడక అపస్మారక స్థితికి చేరుకున్నారు. బంధువుల సాయంత్రం హుటాహుటిన రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించక పరిశీలించిన డాక్టర్లు ఇద్దరు యువకులు మృతి చెందారని ధ్రువీకరించారు. నదిలో నుంచి బయటికి తీసిన మరో ముగ్గురు యువకులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు వారిని పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. సంఘటన వివరాలు తెలుసుకున్న వెంటనే తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు ఆర్ఐ రాంబాబు, వీఆర్వోలు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని బంధువులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు. రేపల్లె పట్టణ సీఐ మల్లికార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధి కూలీ మృతుల కుటుంబాలను పూర్తిస్థాయిలో ఆదుకుంటాం

ప్రభుత్వ విప్ నాయకర్.



**రూ.2 లక్షలు చప్పున ఎన్ఆర్ఆజీఎస్ నుండి పరిహారం అందజేత.**

మొగల్తూరు, ఏప్రిల్17. జనం రిపోర్టర్: ఉపాధి పనులకు వెళ్ళి వ్యాన్ డీకొనడంతో మృతి చెందిన ముగ్గురు కుటుంబాలను, గాయపడ్డ వ్యక్తి కుటుంబాన్ని పూరి స్థాయిలో ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. గురువారం సాయం త్రం ఆయన రాష్ట్ర ఎంజిఎన్ఆర్ఆజీఎస్ డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్ తో కలిసి మొగల్తూరు పంచాయతీ నక్కావారిపాలెంలో మృ తులు కడలి పావని, గుబ్బల గంగాదేవి, గుబ్బల మాణిక్యాలరావుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగ ఎం జీఎన్ఆర్ఈజీఎస్ నుండి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు నష్టపరిహారం చెక్కులను వారు అందచేశారు. ఈసం దర్భంగా షణ్ముఖ్ కుమార్ మాట్లాడుతూ మరో నాలుగు రోజుల్లో ప్రధానమంత్రి సురక్ష యోజన పథకం నుండి మృతుల కుటు ంబాలకు మరో రూ.4లక్షలు చప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ఎమ్మెల్యే సూచన మేరకు వాహన ఇన్సూరెన్స్ నుండి పెద్ద మొత్తంలో మృతుల కుటుంబాలకు అందే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుడాల వీర వెంకట సత్యనారాయణకు ఆరోగ్యం మెరుగుపడేవరకూ ఎంత వైద్య ఖర్చులు ఆయినా ప్రభుత్వమే భరించే విధంగా తగు చర్యలు తీసుకు టున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, జిల్లా డ్వామా పిడి కెసిహెచ్ అప్పారావు, ఆర్డీవో దాసి రాజు, తహసీల్దార్ రాజ్ కిషోర్, ఎంపీడీవో త్రిశూలపాణి, ట్రైనీ డిఎస్పీ మానస, ఎస్ఐ వాసు,పంచాయతీ కార్యదర్శి ఎం.చిన్నా, స్థానిక ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24వ. డివిజన్ టిటిఎస్ టౌన్షిప్ ల జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం...





రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:ఏప్రిల్ 17. 24వ డివిజన్ టిటిఎస్ టౌన్షిప్ లో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై డివిజన్ అధ్యక్షులు కొలాని కవిత రెడ్డి, గుండేడి శంకర్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు రాహుల్ గాంధీ పిలుపుమేరకు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సూచనలతో ఈరోజు గడపగడపకు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న మేనిఫెస్టోలోని ఇచ్చిన హామీలను తెలియపరుస్తూ, ఇంటింటికి ప్రచారము చేయడము జరుగుగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడాల రాజేశం, సీనియర్ నాయకులు వినుకొండ నరసింహారెడ్డి, పెగడపల్లి రమేష్, సలీం బేగ్, గోలివాడ మల్లేష్, మహిళలు భాగ్య, ప్రమీల, విజయ, సరోజ, అధిక సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తుకు అవకాశం



నందలూరుజనం రిపోర్టర్: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఉద్యాన శాఖ, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2025 - 26 సంవత్సరానికి కొత్తగా పండ్ల తోటల పెంపకం కోసము అర్హులైన రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ గురించి రైతు సేవ కేంద్రం సిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో రాధాకృష్ణమరాజు ఆధ్వర్యంలో గురువారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య సహాయకులు , ఫీల్డ్ అసిస్టెంట్లు రైతు సేవ కేంద్రం పరిధిలో కొత్తగా మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, నేరేడు, ఉసిరి, డ్రాగన్ ఫ్రూట్, అంజూర, చింత, పనస , అవకాడో, వంటి పండ్ల తోటల పెంపకానికి రాయితీ కోసం అర్హులైన రైతులను గుర్తించి, వారి నుంచి దరఖాస్తులు స్వీకరించవలసిందిగా తెలియజేశారు. రాజంపేట ఉద్యానధికారి జి.సురేష్ బాబు మాట్లాడుతూ జాబ్ కార్డు లేని భూమి, నీటి వసతి కలిగిన రైతులు నూతనంగా పండ్ల తోటల పెంపకానికి ఉద్యాన శాఖ ద్వారా మొదటి మూడు సంవత్సరాలకు 40% రాయితీ అందుతుందని, ఆయిల్ పామ్ పెంపకానికి ప్రభుత్వం నుంచి మొదటి నాలుగు సంవత్సరాలలో సాగు రాయుతికి హెక్టార్కు 21000 అలాగే అంతర పంటల సాగుకు ప్రతి సంవత్సరం హెక్టార్ కి రూ.5250 రాయితీ అందించబడుతుందని ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాల్సిన తెలిపారు.ఏపీఓ మురళి మాట్లాడుతూ పండ్ల పెంపకం తో పాటు, పూలు పెంపకానికి, గడ్డి పెంపకానికి రాయితీ ఉంటుందని అర్హులైన రైతులు రైతు సేవ కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి ఎన్ .సునీల్ కుమార్, వ్యవసాయ ,ఉద్యాన, పశువైద్య సహాయకులు, క్షేత్ర సహాయకులు, సువన్ ఆగ్రో ఇండస్ట్రీస్ మేనేజర్ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నడివీధి గంగమ్మకు బోనాలు





నందలూరు, జనం రిపోర్టర్:మండలంలోని నందలూరు గ్రామంలో వెలిసిన నడివీధి గంగమ్మకు గురువారం మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. తెల్లవారుజాము నుంచే గంగమ్మకు ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. నిర్వాహకులు భక్తుల కోసం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com